# ప్రభాత వార్త

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 27, మార్చి 2024 16 పేజీలు






రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 37

సహర్

ఉ॥ 04 : 38

## యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు ఆదేశాలు



2వ పేజీలో...

# వర్జీనియా రైతుకు.. కాసుల వర్షం

మొదటి గ్రేడ్ కిలో ధర రూ.237

ఆల్‌టైం రికార్డులతో కొనుగోళ్లు ముమ్మరం

రూ.10వేల కోట్ల విదేశీ ఎగుమతులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఈసారి వర్జీనియా మార్కెట్ మంచి ధరలను అందిస్తున్నదని సగటు రైతు సంబరపడుతున్నాడు. మొదటి గ్రేడ్ పొగాకు కిలోగ్రాము ధర గరిష్ఠంగా రూ.237 గా ట్రేడవడంతో ఉత్పత్తిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. గత ఏడాది ఇదే క్వాలిటీకి రూ.190 పలికింది. మొక్కలనుంచి మొదటి దశలో సేకరించిన ఆకులకు ఈ దశ ఎత్తుకున్నట్లు చెబుతున్నారు. ఒక్క ఎన్‌ఎల్‌ఎస్ (ఉత్తరాంధ్ర తేలిక నేలలు) పరిధిలోనే ప్రస్తుత సీజన్‌కి ప్రొడక్షన్ టార్గెట్ 42 మిలియన్లు కాగా.,అత్యధికంగా 67 మిలియన్ల అదనపు పంట పండినట్లు తెలుస్తున్నది. ఇంచుమించు లక్ష్యానికి మించి 25మిలియన్ల వర్జీనియా పొగాకు ఉత్పత్తి జరిగినప్పటికీ.,విదేశీ ఆర్డర్లు సమృద్ధిగా ఉన్నకారణంగా.,రైతులు ఆశించినదానికన్నా ఆదాయాలు సమకూరనున్నట్లు వేలం కేంద్రాల్లో పండుగ వాతావరణం కనిపిస్తున్నది.



మధ్య పేజీలో...

మధ్యపేజీలో...



# మహిళా ఓటర్లపై కాంగ్రెస్ గురి

వడ్డీలేని రుణాలతో కాంగ్రెస్ గాలం...!!

గ్యారెంటీల సంమ్మోహనాస్త్రం పనిచేస్తుందా...!!

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా మహిళలను ఆకర్షించిన గ్యారెంటీలకు తోడు తాజాగా వడ్డీ లేని రుణాలతో కాంగ్రెస్ మహిళా ఓటర్లకు గాలం వేస్తోంది... ఇందుకు సంబంధించి కార్యచరణను కూడా రేవంత్ సర్కార్ మొదలుపెట్టింది. స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా సంఘాలు తదితర పొదుపు సంఘాలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో వడ్డిలేని రుణాలు, పావలా వడ్డి రుణాలు ఇచ్చారు. సొంత రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ సర్కార్ వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలు మహిళలకు అందలేదు. కాగా మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత పొదుపు సంఘాల్లోని మహిళలందరికి వడ్డిలేని రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి మహిళ ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో కాంగ్రెస్ పడింది.



# తేట 'తెల్లం'

ఊహాగానాలకు తెర

హస్తం గూటికే నా పయనం

కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

రేవంత్ పిలుపు కోసం ఎదురుచూపులు

పార్లమెంట్ ఎన్నికల్లో స్థబ్దతగా ఉంటా ..

నా వెంట వచ్చే వారు రావచ్చు...

మీ సేవలు మరువలేను..మీకు అండగా ఉంటాను

పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో

తెల్లం మనోగతం వెల్లడి

చర్ల, ప్రభాతవార్త :

మధ్య పేజీలో...

# నేనింతే..!



మత్తు ఉచ్చులో యువత

గంజాయి, మద్యానికి బానిస

కిక్కుతో యమ వీరంగం

ఉన్మాదులుగా వికృత చేష్టలు

భయాందోళనలో ప్రజలు

తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

భద్రాచలం, ప్రభాతవార్త : నేనింతే ...! నా మాటంతే ...! ఎవ్వరి మాట వినను ...! నాకెవ్వరూ అడ్డురావద్దు ...! వస్తే ఇక అంతే ...! ఇవి ఒక్కప్పుడు సినిమా డైలాగులు ...! కానీ నేడు నిజ జీవితంలో సాక్షాత్కరిస్తున్నాయి ....! ఏదో ఓ ఇంటిలో .... ఎక్కడో ఓ బజారులో ఉన్మాదం విలయతాండవం చేస్తూనే ఉంది ...! గంజాయి, మద్యం మత్తు ఉచ్చులో యువత జోగుతోంది ...! మైకం కమ్మిన కిక్కుతో అరాచకాలకు పాల్పడుతున్నారు ...! రోజు రోజుకు పాడవుతున్న పేగు తెంచుకుని పుట్టిన బంధాన్ని చూసి తల్లుదండ్రులు తల్లడిల్లుతున్నారు ...! వికృత చేష్టలు పరాకాష్టకు చేరడంతో ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు ...!

2వ పేజీలో...



# మామిడి రైతుల ఆశలు నెరవేరేనా..!

ఆలస్యంగా వచ్చిన మామిడి పూత

ఈసారి 60 శాతం మామిడికాపు

మార్కెట్‌లో టన్ను రూ. 60 వేల నుండి రూ. 70 వేలు డిమాండ్

సత్తుపల్లి, ప్రభాతవార్త:

14వ పేజీలో...

# నేనింతే ....!

(మొదటి పేజీ తరువాయి..)

-మత్తు ఉచ్చులో యువత

మత్తు ఉచ్చులో యువత జోగుతోంది. గంజాయి, మద్యానికి యువత బానిస అయి తమ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఉన్మాదులుగా మారి వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో పలు చోట్ల యువత మత్తులో జోగుతోంది. కొందరు గంజాయికి బానిస కాగా .. మరికొంతమంది మద్యానికి లోనై అరాచకాలకు పాల్పడుతున్నారు. నిత్యం ఏదో ఓ మూల వీరి ఆగడాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. భద్రాచలం పట్టణంలో ఇటువంటి వారి చేష్టలు పతాక స్థాయికి చేరాయి. పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు తదితర ప్రాంతాల్లో కూడా మత్తు ఉచ్చులో యువత నానా భీభత్సవం సృష్టిస్తుంది. పాఠశాల, కళాశాలలకు వెళ్ళే ఆడపిల్లల పట్ల మద్యం మత్తులో కొందరు యువకులు వారికి నరకయాతన చూపిస్తున్నారు. కొందరు ఇండ్లలో తల్లిదండ్రులకు చెప్పుకొని చేసే గత్యంతరం లేక ముందుకు సాగుతుండగా కొద్ది మంది మాత్రం పోలీసు స్టేషన్‌లో ఇటువంటి యువకులపై ఫిర్యాదు చేస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గంజాయి ఉభయ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రవాణా అవుతోంది. సిగరేట్లలలో గంజాయి పెట్టుకుని యువత సేవిస్తున్నారు. చాక్లెట్ల రూపంలో కూడా పలు చోట్ల గంజాయి లభ్యం అవుతోంది. ఇక ప్రతి కూడళ్ళలో మద్యం బెల్ట్‌షాపుల్లో విచ్చలవిడిగా లభిస్తుండడంతో యువత మద్యానికి బానిస అవుతున్నారు. కల్తీ మద్యాన్ని సేవించి అనారోగ్యం పాలు అవుతున్నారు. ఇప్పటికే వేలాదిసంఖ్యలో యువత గంజాయి, మద్యానికి బానిస అయి ఆసుపత్రుల పాలు అయ్యారు. కొందరి ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోయాయి. కళ్లముందే కొడుకుల దీన స్థితి చూసి తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఎవరికి చెప్పుకోవాలో, ఏమీ చేయాలో పాలుపోని స్థితి తల్లిదండ్రులకు నెలకొంది. కొందరు తల్లిదండ్రులపైనే దాడులకు పాల్పడుతున్నారంటే మత్తు ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. విచ్చలవిడిగా గంజాయి దొరకడం, మద్యం కూడా అన్ని ప్రాంతాల్లో లభించడం యువత చెడిపోవడానికి ప్రధాన కారణంగా పలువురు భావిస్తున్నారు. గంజాయి రిటైల్ అమ్మకాలు జిల్లా వ్యాప్తంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. రోగ నిరోధక శక్తిని కోల్పోయి, నిసత్తువకు లోనై యువత వికృత చేష్టలకు పాల్పడుతున్నట్లు వైద్యులు కూడా వెల్లడిస్తున్నారు. మత్తు బ్రెయిన్‌పై ప్రభావం చూపి యువత చెడు మార్గంలో పయనించడానికి దోహదపడుతోందని వైద్యులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఆసుపత్రుల్లో ఇటువంటి కేసులే ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. నిత్యం ఏదో ఒక చోట ఘర్షణలకు పాల్పడడం, హత్యలు, ఆత్మహత్యలు చోటుచేసుకోవడం, రోడ్డు ప్రమాదాలు జరగడం వీటన్నింటికి మత్తులో యువత జోగడమే ప్రధాన కారణమని మానసిక శాస్త్ర నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించడం మూలంగా అనేక అనార్థాలు వచ్చి పడుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సి ఉంది. ముఖ్యంగా పోలీసులు పెద్ద ఎత్తున కౌన్సిలింగ్‌లు నిర్వహించాలి. తల్లిదండ్రుల వైఖరిలో కూడా మార్పులు రావాలని మానసిక శాస్త్ర నిపుణులు నొక్కి వక్కానిస్తున్నారు. బాల్యం నుంచే వారి ప్రవర్తనపై దృష్టి సారించి వారిని సన్మార్గం వైపుకు నడిపేలా తల్లిదండ్రులు పూర్తి దృష్టి కేంద్రీకరించాలని వారు పేర్కొంటున్నారు. లేదంటే ఇటువంటి పరిణామాలే చోటుచేసుకుంటాయని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మేల్కొనాలని పలువురు వెల్లడిస్తున్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు ఆదేశాలు**



ఖమ్మం,మార్చి26, ప్రభాతవార్త:

యాసంగి2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైద్రాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు,వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్,అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్‌లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట కోతలకు వస్తున్న నేపధ్యంలో జిల్లా స్థాయిలో వరికోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు మాత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతలననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు,టార్పాలిన్లు,గన్నిబ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని సిఎంఆర్ రైస్ డెలివరీపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని,త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ప్యాడి క్లీనర్లు వేయింగ్ యంత్రాలు, తేమయంత్రాలు, ఇతర సామాగ్రి సన్నద్ధం చేస్తున్నామని, వేసవి దృష్ట్యా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచి ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు భారత ఆహార సంస్థకు రా రైస్ డెలివరీ సరఫరా చేస్తామన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

కొత్తగా 302 బోర్లు మంజూరు చేశామన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం పట్టణానికి నీటి సరఫరా ఉన్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన అన్నారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, జెడ్పిసిఈవో వినోద్, డిఆర్‌డివో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, డిఎమ్ సివిల్ సప్లయస్ శ్రీలత, ఎఫ్‌సిఐ రంగ ప్రసాద్ నాయక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు జాబితా సిద్ధం చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్**

ఖమ్మం,మార్చి26, ప్రభాతవార్త:-

రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకై పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పివో,ఏపివో,ఎంవోల జాబితా సిద్ధం చేయాలన్నారు. వాస్తవ సిబ్బంది అవశ్యకతతోపాటు రిజర్వ్‌సిబ్బంది జాబితాలో ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు 5840 మంది సిబ్బంది ఉండగా 20 నుండి 30శాతం రిజర్వ్ సిబ్బందితో కూడిన జాబితా సిద్ధం చేయాలన్నారు. నిబంధనల మేరకు పేస్కేల్, క్యాటగిరిని బట్టి పివో, ఏపీవో, ఓపీవోల నియామకం చేయాలన్నారు. ఎంపిక చేసిన సిబ్బందికి సమాచారం అందించి శిక్షణలో పాల్గొనేలా చర్యలు చేపట్టి మొదటి విడత శిక్షణ త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఎస్వో కిషోర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలను సందర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి సతీమణి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధంగా దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సతీమణి ఉషానాయుడు కుటుంబసభ్యులు బంధువులతో కలిసి మంగళవారం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పక్కనే పంచవటి కుటీరాన్ని తిలకించారు. అనంతరం సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి పర్ణశాల ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు.

# దొంగలు బాబోయ్ ...దొంగలు

## సవాల్‌గా మారిన దొంగతనాలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :
అడుగో దొంగ అంటే ఇడుగో దొంగ అంటూ ప్రజల్లో చర్చలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఏ రాత్రి సమయంలో ఏం జరుగుతుందోనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వరుస దొంగతనాలతో అటు పోలీసులకు సవాల్ గా మారారు దొంగలు. కంటి మీద నిద్రలేకుండా చేస్తున్నారని చర్చించుకుంటున్నారు. దమ్మపేట పట్టణ కేంద్రంలోనే గాక పరిసర ప్రాంతాలలో కూడా రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ప్రజలలో భయాందోళనలు మిన్నంటుతున్నాయి. అసలు ఈ దొంగలు ఎవరనేది ..? ఇంతవరకు ఊహలకు కూడా అందని రీతిలో వీరి దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి.ఎక్కువగా ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి వీరు పక్కాగా ప్రణాళికా బద్ధంగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఒంటరి మహిళలను, బాగా ధనవంతులను పసిగట్టి మరీ రాత్రి సమయంలో దోపిడీలు చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఇటీవల క్రొత్తగా పెళ్ళైన ఇంటిలో ఎవరూ లేని సమయంలో చొరబడ్డారు. బీరువాలు తీసి ఏమీ దొరకక పోయే సరికి సమీప పొలాల్లో వదిలి వెళ్ళారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడుతున్నట్లు బాధితులు లబోదిబో మంటున్నారు. దేవాలయాలలో ఆరుబయట ఉన్న గంటలను సైతం ఎత్తుకువెళ్ళి ఇత్తడికి విక్రయించుకుంటున్నారని మరికొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదీ లేక పోతే అర్ధరాత్రి సమయాలలో ఇంటిలోకి చొరబడిన తర్వాత కనీసం తినడానికి ఉంచుకున్న ఆహార పదార్థాలను సైతం వదలడంలేదని కొందరు నివాసులు గొల్లుమంటున్నారు. ఇవి పుకార్లా ..? లేక వాస్తవాలా ...? అనేది ఎవరు నిగ్గుతేల్చాలి మరి. ఒకటి రెండి కాలనీలలో రాత్రి సమయాలలో కొందరు యువకులు జట్టులుగా ఏర్పడి గస్తీలు కూడా తిరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. స్థానికంగా ఉండేవారే దొంతనాలకు పాల్పడుతున్నారా...? లేక వేరే ఇతర ప్రాంతాలనుండి చొరబాటు దారులు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు లోనవ్వడానికి ఇలా దొంగతనాల నెపంతో దోబూచులాడుతున్నారా...? అనేది అంతుచిక్కని ప్రశ్న గా మారింది.

పనిచేయని సిసి కేమేరాలతో కాలయాపన :.......... పట్టణంలో సిసి కేమేరాలు ఉన్నాయా..? ఉంటే అవి పనిచేస్తున్నాయా...? అనేది ఎవరూ పట్టించుకోరు. దొంగలు పద్ద ఆరునెలలకు స్పందించినట్లు ఇప్పుడు వాటిపై అధికారులు , పంచాయితీ దృష్టి సారించింది. ఇప్పటి వరకు వాటి మెయింటెనెన్స్ గురించి అసలు పట్టింపు లేదని స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు. మొత్తం పట్టణంలో 11 సిసి కెమేరాలను ఏర్పాటు చేశారు. వాటిలో 4 కెమేరాలు పనిచేయడం లేదు. ఇప్పటి వరకు వాటిపై దృష్టి సారించక పోవడం వలన, మెయింటెనెన్స్ సరిగ్గా చేయకపోవడం వలన బ్యాటరీలు మరమ్మతులకు వచ్చినట్లు సమాచారం. వాటిని అత్యవసరంగా మరమ్మతులు లేదా క్రొత్తవి ఏర్పాటే చేయాలంటే దాదాపుగా 30 నుండి 40 వేల వరకు ఖర్చుతో కూడిన పని. ఇంత మొత్తం సొమ్మును సమకూర్చే దెవరు...? పంచాయితీ నుండే ఇట్టి మొత్తాన్ని ఖర్చు చేయాలంటే అందుకు ఎంతో ప్రాసెస్ ఉంటుంది కదా. మండలపల్లి జంక్షన్ లో అసలు సిసి కెమేరాలే పనిచేయడం లేదు. అర్ధరాత్రి సమయాలలో ప్రమాదాలు జరిగినా లేదా దొంగతనాలు జరిగినా ఎలా పరిశీలిస్తారనేది...? ప్రజలనుండి వస్తున్న సందేహాలు. ప్రజలకు రక్షణ కల్పించే అధికారులు కాస్తంత అప్రమత్తంగా ఉండి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా విధులు నిర్వహిస్తే ప్రశాంత జీవనం సాగించవచ్చునని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. పట్టణంలో ఇంకా నాలుగు ప్రధాన కూడళ్ళ వద్ద , దేవాలయాల వద్ద, మారుమూల కాలనీల వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, అవి పనిచేసే విధంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### విప్పలమడకలో ట్రాక్టర్ ట్రక్కు చోరీ

వైరా,మార్చి 26,ప్రభాతవార్త:



వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో ట్రాక్టర్ ట్రక్కు చోరీకి గురైంది. ఈగ్రామంలో రైతు దేవభక్తిని అర్జున్‌రావుకు చెందిన ట్రాక్టర్ ట్రక్కును గుర్తుతెలియని దుండగులు అపహరించారు. ఈ గ్రామంలోని సోమలింగేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన మంచినీటి ట్యాంకులు సమీపంలో తన వియ్యంకుడు ఎడ్లపల్లి నాగేశ్వరరావుకు చెందిన స్థలంలో ఈ నెల22వ తేదీన అర్జున్‌రావు ట్రాక్టర్‌కు ట్రక్కును పార్కింగ్ చేశారు. అయితే మంగళవారం పార్కింగ్ చేసే స్థలంలో ట్రాక్టర్ ట్రక్కు లేకపోవడంతో చోరీకి గురైన విషయాన్ని గుర్తించారు. గ్రామంలోని ట్రాక్టర్ యజమానులతో పాటు గ్రామస్తులు వాకప్ ఫలితం లేకుండా పోయింది. దీంతో బాధితుడు అర్జున్‌రావు వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన ట్రాక్టర్ ట్రక్కు సుమారు రూ.1.20లక్షలు ఉంటుందని అంచనా.

### ఆర్థిక పరిస్థితులతో వ్యక్తి ఆత్మహత్య

కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో వేల్పుల రాధాకృష్ణ (35) మంగళవారం మధ్యాహ్న సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై షాకీర్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేవని మనస్థాపానికి గురై పురుగు మందు తాగి మృతిచెందినట్లు ఆయన తెలిపారు. భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### గొడ్డలితో వ్యక్తిపై దాడి



అశ్వారావుపేట రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:
పట్టణ సమీప నందమూరినగర్‌లో గొడ్డలితో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. నందమూరినగర్‌కు చెందిన రంజాన్, చిన్నా అనే ఇరువురు స్నేహితులు, వీరి మధ్య ఓ విషయంలో ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణ పెద్దది కావడంతో విచక్షణ కోల్పోయిన రంజాన్ గొడ్డలి తీసుకువచ్చి చిన్నాపై దాడి చేశాడు. దాడిని అడ్డుకున్న స్థానికులు గాయపడ్డారు. చిన్నాకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే అతిన్న స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

### యువకుడు ఆత్మ హత్య

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డుకు చెందిన ప్రైమరీ స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో యువకుడు ఠాకూర్(28) సన్ ఆఫ్ నర్సింహులు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక వెంకట శ్రీను తెలిపారు. తన భార్య సునీత తెలిపిన వివరాల ప్రకారం పని పాట లేకుండా ఇంటికి రాకుండా ప్లాస్టిక్ డబ్బాలు, కాగితాలు వేదుకుంటూ ఆ డబ్బులతో మద్యానికి బానిస అయిపోయానని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయభూమి స్వాధీనం మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం



కార్పొరేషన్, మార్చి26, ప్రభాతవార్త:-
నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద గల టేకులపల్లి,ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన సుమారు 3ఎకరాల పదిగుంటల స్థలంలో టేకులపల్లి గ్రామస్తులు అందరూ కలిసి వ్యవసాయమార్కెటింగ్, కోఆపరేటివ్,హ్యాండ్లూమ్,టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావు చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు.1966వ సంవత్సరంలో కన్యాలాల్‌సింగ్ ఆంజనేయస్వామి దేవాలయానికి,దేవునిదూప,దీప నైవేద్యం కోసం భూమిని దానం చేశారు.ఆ తరువాత కాలంలో కొంతమంది వ్యక్తులు ఇదే భూమిని వేరే వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేశారు.ఇది గమనించిన టేకులపల్లి గ్రామ ప్రజలు అందరూ కలిసి ఇప్పటివరకు చట్టపరంగా న్యాయపోరాటం చేసి కోర్టులో గెలిచారు.ఇటీవల టేకులపల్లి గ్రామపెద్దలు అందరూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావును కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు.

స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ధరణి రికార్డులలో నమోదు చేసి దేవాలయ భూములు కాపాడవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి 3ఎకరాల పదిగుంటల భూమిని ధరణి రికార్డులోకి ఎక్కించి భూమి రక్షణ కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు. దశబ్దాల తరబడి మా గ్రామ దేవాలయ భూమి సమస్యను వెంటనే పరిష్కరించి మాకు న్యాయం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు టేకులపల్లి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## పది విద్యార్థులకు కూలింగ్ మినరల్ వాటర్ సౌకర్యం




పెనుబల్లి, మార్చి 26, ప్రభాతవార్త
లయన్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్, వియం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ప్రతి రోజు విద్యార్థులకు కూలింగ్ మినరల్ వాటర్‌ను అందిస్తున్నట్లు క్లబ్ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ ఎస్‌కె. అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరీ లయన్ సుంకర సత్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నాళ్ళ జయరాం, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తమామల ఇంటిని తగులబెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ క్రైం, మార్చి 26 - ప్రభాతవార్త:
తన భార్యను కాపురానికి పంపించలేదని కోపంతో అత్తమామల ఇంటికి నిప్పంటించి తగులబెట్టిన వ్యక్తిపై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన రామారావు తన కూతురిని అదే ఏరియాకు చెందిన రోశయ్యకు ఇచ్చి వివాహం చేశాడు. తాగుడుకు బానిసైన రోశయ్య నిత్యం భార్యను వేదిస్తున్నాడు. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం భార్య పుట్టింటికి వచ్చి ఉంటుంది. తన భార్యను కాపురానికి పంపించాలని పంచాయతీలో గతంలో పెట్టారు. రెండు రోజుల పాటు క్రితం కూడా గొడవ జరిగింది. దీంతో రామారావు పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టడంతో రోశయ్య కోపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసి నిప్పంటించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై రాము కేసు నమోదు చేశారు.




# అధికారాల కేంద్రీకరణను సమీక్షించుకోవాలి : టీపీటీఎఫ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు అన్ని రకాల సెలవుల మంజూరు, మండల విద్యాశాఖ అధికారులు నిర్ణయించిన ఆప్షనల్, లోకల్ సెలవుల నియంత్రణ, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు రెండు రోజుల ముందు సెలవు ధరకాస్తును పే సెంటర్ ప్రధానోపాధ్యాయుల సంతకం చేయించి గూగుల్ షీట్‌లో మంజూరు కొరకు పంపాలనే అధికారాల కేంద్రీకరణ చేస్తూ ఇస్తున్న మౌఖిక ఆదేశాలను గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, పీఎంఆర్‌సీ అధికారులు సమీక్షించుకోవాలని, గతంలో వికేంద్రీకరించినట్లుగా అధికారాలను కొనసాగించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్పిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి సంబంధిత అధికారులను కోరారు. టీపీటీఎఫ్ భద్రాచలం ప్రాంతీయ సమావేశంలో వారు మాట్లాడుతూ ..



గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు చాలా వరకు పే సెంటర్‌కు దూరంలో ఉన్నాయని, పాఠశాల నిర్వహణ సమయం అరగంట తేడాతో సుమారు అన్ని పాఠశాలలకు ఒకే విధంగా ఉంటుందని, అటువంటప్పుడు సెలవు చీటి మీదనే పే సెంటర్ ప్రధానోపాధ్యాయులతో సంతకం చేయించుకోవడం ఎలా సాధ్యమవుతుందని, ఉపాధ్యాయుల రోజు వారి హాజరును నోట్ క్యామ్ ఇప్పటికే నమోదు చేస్తున్నారని, మరొక యాప్‌ను వీరిపై రుద్దడం సరికాదని, పీఎంఆర్‌సీ కార్యాలయపు పనిభారాన్ని పెంచి, మరొకరు ఆ కార్యాలయంలో తిష్ట వేసేందుకు చేస్తున్న చర్యగా వారు తెలిపారు. ఇప్పటికైనా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు అన్ని రకముల సెలవులను మంజూరు, ఆప్షనల్, లోకల్ సెలవులను నియంత్రించడం, గూగుల్ షీట్‌లో సెలవు మంజూరు చేయించుకోవడం లాంటి విధానాలను సమీక్షించు కోవాలని, ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా బోధనలో నిమగ్నమ య్యేటట్లు చూడాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.కృష్ణబాబు, మండల ప్రధాన బాధ్యులు బీ.రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తురాలికి "చేయూత"

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలోని ఎస్సీ కాలనీకు చెందిన గొల్లమందుల రమణ అనే మహిళ గుండె జబ్బు వ్యాధితో బాధపడుతుండగా బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ మంగళవారం ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వ్యాధిగ్రస్తురాలు భర్త కోల్పోయి, దినసరి కూలీ పనులకు వెళ్తూ చాలిచాలని జీతంతో కాలం వెళ్లదీస్తూ ఆరోగ్య క్షీణించడంతో అప్పులు చేసి చికిత్స చేయించుకుంటుందని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు చేయూత ట్రస్ట్ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా రమణకు చేయూత ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కే.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ట్రెజరరీ పుట్టి రాజేష్, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కైపు రామచంద్రారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, కైపు చిన్న నాగిరెడ్డి, కైపు వెంకట నాగిరెడ్డి, బీ.వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, ఎస్సీ కాలనీ యూత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



నలుగురు చిన్నారులను, ఇద్దరు పెద్దవారిపై పిచ్చికుక్కలు దాడి చేసిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గాయపడిన వారిని బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారి వివరాలు కేసుపాక భవ్యశ్రీ, కొమ్మునావల్లి మహేష్‌బాబు, ఇనపనూరి చిన్నారి, జైనబ్‌లతో పాటు పుట్టి సీతారాములు, మరొకరికి గాయాలైనట్లు తెలిసింది గాయపడిన వారిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

## సీఆర్‌వో కార్యాలయంలో వ్యక్తి మృతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన తానీషా కళ్యాణ మండపంలోని బాత్రూంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ... ఖమ్మం పట్టణానికి చెందిన జాఫర్ (40) తన బంధువు అయిన టైల్స్ వర్క్స్ మేస్త్రీతో తానీషా కళ్యాణమండపంలో జరుగుతున్న టైల్స్ వర్క్స్‌కు కూలీ నిమిత్తం వచ్చాడని, సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో జాఫర్ కనిపించకపోవడంతో సహచరులు వెతకసాగారు. జాఫర్ ఆచూకీ జాడ లేదు. తానీషా కళ్యాణ మండపంలోని పైభాగాన ఉన్న బాత్రూం తలుపు తెరిచి ఉండకపోవడంతో అనుమానం వచ్చిన సహచరులు బాత్రూంలో చూడగా జాఫర్ విగతజీవిగా కనిపించాడు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. జాఫర్ మృతికి గుండెపోటు కారణమై ఉంటుందని జాఫర్ కుటుంబసభ్యుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలియజేశారు.

## వైభవంగా ముత్యాలమ్మ వారి జాతర

**-ఆదివాసీ సాంప్రదాయాలతో అమ్మవారికి చెల్లించిన మొక్కుబడులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో గ్రామదేవత శ్రీముత్యాలమ్మ వారి జాతర మంగళవారం ఘనంగా ముగిసింది. గత రెండు రోజులుగా ఆదివాసీ సాంప్రదాయాలతో ముత్యాలమ్మ వారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. డప్పువాయిద్యాలు, మేళతాళాల నడుమ గ్రామంలో అమ్మవారి ప్రతిరూపాన్ని ఊరేగిస్తూ గడపగడపకు వెళ్ళి మంగళహారుతులను అందించారు. గ్రామస్తులంతా ఈ జాతరలో పాల్గొని గ్రామదేవత ముత్యాలమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తెల్లం ధర్మయ్య, తెల్లం వీరస్వామి, సోందె మల్లుదొర, తెల్లం లక్ష్మీనర్సు, కణితి నారాయణ, పూనెం రామ్మూర్తి, వెంకట్, పిచోడి మారయ్య, మహిళా భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలు ఖరారు

*చర్ల, ప్రభాతవార్త :*

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బుధవారం నిర్వహించిన వేలంపాటలు ఖరారు అయ్యాయి. గత మూడు పర్యాయాలు వాయిదా పడుతూ వస్తున్న పశువుల సంత మార్కెట్ ఎట్టకేలకు ఖరారు అయ్యింది. పశువుల సంత రూ.24లక్షల 80వేలకు పాటదారుడు పాడుకోగా, మార్కెట్ ఆశీల్ రూ.3.8లక్షలకు ఖరారైంది. జంతు వధ రూ.52వేలకు పాటదారుడు పాడుకున్నాడు. పంచాయతీ కాంప్లెక్స్‌లోని 14 షాపులకు గాను 6 షాపులు వేలం పాడగా మిగిలిన షాపులకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు పంచాయతీ సెక్రటరి కృష్ణ తెలిపారు.

## శ్రీరామనవమి పనులకు టెండర్లు పూర్తి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం పుణ్యక్షేత్రంలో జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వివిధ పనులు చేపట్టడానికి నిర్వహించిన టెండర్ పనులు మంగళవారంతో పూర్తి అయినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. మొత్తం 19 రకాల పనులను ఈ ఏడాది చేపడుతున్నారు. పంచకలర్ పెయింటింగ్, విద్యుత్, పెండాల్స్, పెయింటింగ్, విద్యుత్ అలంకరణ, డెకరేషన్, బారికేడింగ్, ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు, ఏసీల ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర పనులకు సంబంధించి టెండర్లను పలువురు గుత్తేదారులు దక్కించుకుని త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే పంచకలర్ పెయింటింగ్ పనులు ప్రారంభమయ్యాయి.

## నంది మండప నిర్మాణానికి సూదిరెడ్డి కుటుంబం ముందుకు

**-రూ.11లక్షలు వెచ్చించేందుకు ఆలయ వ్యవస్థాపకుడికి హామీ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్రాన్ని నర్సాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి మంగళవారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి, ఆలయ మర్యాదలతో సూదిరెడ్డి రామకృష్ణారెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామకృష్ణారెడ్డికు స్వామి వారి యొక్క శేషవస్త్రం, మెమోంటోను అందజేశారు. నర్సాపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం తన స్వగ్రామంలో చదువుకున్న పాఠశాలను సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి సోదరులు అబివృద్ధి చేశారు. ఆనాడు సుమారు రూ.కోటితో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామితో ఆయన మాట్లాడుతూ .. చిన్న అరుణాచలంలో 2026లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోయే 5 అంతస్తుల రాజగోపురం ముందు నిర్మించబోయే అతిపెద్ద నంది మండపం, 8 అడుగుల రాతి నందీశ్వరుడి విగ్రహ నిర్మాణానికి సుమారు రూ.11లక్షలు ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి కుటుంబానికి ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవసారి గ్రామపంచాయతీ వేలంపాట వాయిదా

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం గ్రామపంచాయతీకి సంబంధించి వివిధ రకాల పనులు నిర్వహించడానికి గాను మంగళవారం నిర్వహించాల్సిన గ్రామపంచాయతీ వేలంపాట వాయిదా వేసినట్లు ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. గతంలోనే ఒక సారి ఈ వేలంపాట వాయిదాపడగా రెండవ సారి కూడా వాయిదా వేస్తున్నట్లు అధికారులు పేర్కొనడం గమనార్హం. కాగా వేలంపాట వాయిదాపై గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావును ప్రభాతవార్త వివరణ కోరగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వేలంపాట నిర్వహించుటకు గాను అనుమతుల కోసం ఎలక్షన్ కమీషన్‌కు లిఖితపూర్వకంగా విన్నవించుకోవడం జరిగిందని, సకాలంలో అనుమతులు రాకపోవడం వలన వేలంపాట వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు రాగానే వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఒక వేళ సాధ్యం కాకపోతే పాత వేలంపాటదారులకే కొద్దిరోజులు అప్పగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో ముదురుతున్న ఎండలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సెగలు చిమ్ముతున్నాయి. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే రెంటు నుంచి మూడు డిగ్రీలు అధికంగా రికార్డవుతున్నాయి. రాగల ఐదు రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉదయం వేళల్లో పొగ మంచు వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37, కనిష్టంగా 24 డిగ్రీలు నమోదయ్యే అవకాశాలున్నాయి. తరువాత 48 గంటల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ



కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో కూడా సగటు ఉష్ణోగ్రతలు గరిష్టంగా 38 నుంచి 41 డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో మంగళవారం ఉష్ణోగ్రతల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

**12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది** : నిర్మల్, నిజామాబాద్, కొమరంభీం, ఆదిలాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం, జయశంకర్, భూపాలపల్లి, మంచిర్యాల, రంగారెడ్డి, పెద్దపల్లి, ములుగు కరీంనగర్, వరంగల్ జిల్లాలు ఆరెంజ్ అలర్ట్ జాబితాలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైనే నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హనుమకొండ బాలసముద్రంలోని గురుకుల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో పలు అవార్డులు, నగదు ప్రోత్సాహకాల్ని అందుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురుకుల్ స్కూల్ విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలువగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు యూనిఫైడ్ క్యాష్ అవార్డు, సుచిర్ ఇండియా యంగ్ జీనియర్ అవార్డు, ఇన్స్పయిర్ మ్యాక్ అవార్డు, క్రెస్ట్ ఒలింపియాడ్ క్యాష్ అవార్డు, నంది అవార్డులను అందుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పోలింగ్ అధికారుల మొదటిదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### -జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్


ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

లోక్‌సభ ఎన్నికల విధులలో పోలింగ్ అధికారుల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాలులో వివిధ శాఖల అధికారులతో రాండమైజేషన్ ప్రక్రియపై మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది కేటాయింపు వివరాలతో పాటు, వారికి మొదటి దశ శిక్షణ కార్యక్రమంపై చర్చించారు. ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో హనుమకొండలోని కేడీసీలో, పరకాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, వెంకటరెడ్డి, ట్రైని కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్వో వైవి.గణేష్, ఎస్ఐసిడిఐ ఓ విజయ్‌కుమార్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఐఈవో గోపాల్, ఈడియం శ్రీధర్, కలెక్టర్ సూపరింటెండెంట్ సురేష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగుతున్న ఎర్రగట్టు వెంకన్న బ్రహ్మోత్సవాలు

హసన్ పర్తి ప్రభాతవార్త:

శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, ఈవో, ఆలయ పూజారులు కలిసి ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మార్చి 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు వైభవంగా నిర్వహించుకునే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామివారి కళ్యాణంతో ప్రారంభమై, ఐదు రోజులపాటు భక్తులకు కనువిందు చేయనున్నారు. 25 రాత్రి మూడు గంటల వరకు నిర్వహించిన స్వామివారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అదే క్రమంలో మంగళవారం సైతం పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ సురేష్, కనుపర్తి రాజులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను కల్పించినట్లు వారు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తమ క్యాంపులను ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహిస్తున్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా ప్రత్యేక దర్శనం టికెట్లను ఏర్పాటు చేసి సులువుగా దర్శనం అయ్యే విధంగా చూస్తున్నట్లు ఈవో కిషన్ రావు తెలిపాడు. మరో మూడు



రోజుల పాటు స్వామివారు భక్తుల ముడుపులను అందుకొని వారు కోరిన కోరికలను తీర్చుటకు వేచి ఉంటాడని, కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కోరికలను, బాధలను స్వామివారికి విన్నవించి, ఆయన అనుగ్రహం పొందాలని తెలిపాడు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉత్సవ కమిటీ సభ్యులు అనునిత్యం స్వామివారి ప్రాంగణంలోనే ఉండడం జరుగుతుందని ఈవో తెలిపాడు. జాతర ప్రాంగణంలో తినుబండారాలు, పిల్లలు ఆడుకొనుటకు అనేక ఆట వస్తువులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**-అయ్యగార్ల దోపిడీ ఆపాలి...**

శ్రీ ఎర్రగట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తమ బాధలను వెంకన్న స్వామికి చెప్పుకుందామని వచ్చినటువంటి భక్తులకు అయ్యగార్ల రూపంలో తీవ్రమైన ఆవేదన కలుగుతుందని అనేకమంది భక్తులు వాపోతున్నారు. గంటల కొద్దీ క్యూలైన్‌లో నిలబడి వస్తున్న భక్తులను కాదని, కానులు చూపిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించ డమే కాకుండా దగ్గర ఉండి రాజ మర్యాదలు చేయడం అనేక వివాదా లకు దారితీస్తుంది. ఎవరైతే ఘనంగా కనబడతారు. వారిని గర్భగుడిలోనికి పిలిచి వేలకు కొద్ది రూపాయలను పనివేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బుల బరువును బట్టి మంత్రాలు చదవడం జరుగుతుందని, 500 ఇస్తే ఐదుగురి పేర్లు, 300 ఇస్తే ముగ్గురి పేర్లు చదివి తమ దోపిడిని వైర్గతంగానే నిరూపించు కుంటున్నారు. రియల్టర్లు, కత్తెపెల్లి కొడుకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు గుడికి రావాలంటేనే భయపడే విధంగా అయ్యగార్ల ప్రవర్తన ఉంటుందని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అయ్యగార్ల ప్రవర్తన మారకపోతే రానున్న రోజుల్లో గుడి పవిత్రత దెబ్బతిని గుడి ఆదాయం గణనీయంగా తగ్గుతుందని భక్తులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది భక్తులు తమ మొక్కులను హుండీలో వేయుటకు ప్రయత్నిస్తున్నప్పటికీ వారిని నివారించి తమ హారతి పల్లాలు చాపడం జరుగుతుందని, ఇలాంటి దోపిడి పనులను గ్రామ ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఈవో అరికట్టుటకు ప్రయత్నం చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సీజనల్ వ్యాధులపై అవగాహన




మధిరరూరల్, మార్చి 26, ప్రభాతవార్త:

అంటు, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సివిల్ సర్జన్ డాక్టర్ కె.ప్రసన్నజ్యోతి సూచించారు. మంగళవారం మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ రిబ్బన్‌క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి, ఇతర అంటు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యుక్త వయస్సు అమ్మాయిలకు వచ్చే హార్మోన్, గైనిక్ సమస్యలు, రక్తహీనత, రోగనిరోధకశక్తి తగ్గుదల తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మధిరరూరల్, మార్చి 26, ప్రభాతవార్త:

మధిర మునిసిపాలిటీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్‌వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మధిర మునిసిపల్ కార్యాలయంలో మేనేజర్ పి.రవీందర్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుంచి ప్రతినెలా పీఎఫ్, ఈఎస్ఐ పేరుతో సొమ్ము మినహాయిస్తున్నారని కార్మికులకు ఎటువంటి సమాచారం లేదని ఆరోపించారు. మునిసిపల్ కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్మికసంఘం నాయకులు చటారి నాగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎండ్రపల్లి చిన్ని, బిలివేరు సురేష్, గద్దల మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్.మారతమ్మ, జి.లక్ష్మీ, కనకపూడి అను పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన కడియం కావ్య

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో బిఆర్ ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి తనపై నమ్మకంతో వరంగల్ ఎంపి అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని మాజీ సీఎం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ డా.కడియం కావ్యను ఆశీర్వదించారు.

# ఉపాధి కావాలని దరఖాస్తు చేసుకుంటే పనికల్పిస్తాం : ఎంపీడీవో

చండ్రుగొండ, మార్చి 26 - (ప్రభాతవార్త): ఎవరైనా సరే పని కావాలని కూలీలు దరఖాస్తు చేసుకుంటే ఉపాధి పనులు చూపించి ఉపాధి కల్పిస్తామని చండ్రుగొండ ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. మండలంలోని రావికంపాడు గ్రామంలో జరుగుతున్న పనులను మంగళవారం ఆయన సందర్శించారు. ఉపాధి కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. మండలంలోని ఎంత మంది కూలీలకైనా ఉపాధి పనులు కల్పిస్తామని, వేసవికాలం కావడంతో ఎండతీవ్రత పెరగక ముందే పనులకు రావాలని అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సుమారు 2 వేల మంది కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారని అన్నారు.



మండలంలో మట్టి రోడ్డు నిర్మాణం, చెరువకు కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయని కూలీలకు రోజుకు కనీస వేతనంఅందించడం జరుగుతుందన్నారు. కూలీలు చేసిన పనులకు కొలతల ప్రకారం వేతనాలు చెల్లిస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ఐదురోజుల ఐడియాథన్ వర్క్‌షాప్ ప్రారంభం



ఖమ్మం విద్యావిభాగం,మార్చి26, (ప్రభాతవార్త):- సృజనాత్మకతతోనే మానవమనుగడ సాధ్యమవుతుందని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి.కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని,అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు.ఆర్‌డిఏ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాపు ఐదు రోజుల పాటు జరుగుతుందని,ఈ వర్క్‌షాపులో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి ఒక మంచి నమూనాగా తీర్చడంపై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు.విద్యతో పాటుగా ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహించడం వల్ల విద్యార్థుల ఆలోచనలకు పదను పెట్టినట్లు అవుతుందని కొత్త స్టార్టప్స్‌కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సులతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు.ఈ వర్క్‌షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరిరోజు ఎక్స్‌పో నిర్వహిస్తామని వారు తెలిపారు.వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మోడల్స్ విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఏ సిఈఓ ఎస్.కార్తిక్, ఎన్.శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటు కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇంచార్జిలు డా.యన్.శ్రీనివాసరావు, డా.స్ఫూర్తి,డా.మెర్లిన్ లిండా,డా.సుధీర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్,అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్,డా.జె,రవీంద్రబాబు,టిపిఒ యన్.సవిత,కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న సంకటహార చతుర్థి

కొత్తగూడెం, మార్చి 26 - (ప్రభాతవార్త): పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతీ నెలలో జరిగే మాదిరిగా ఈ నెలలో కూడా ఈ నెల 28వ తేదీ గురువారం నాడు సంకటహార చతుర్థి నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సులోచన తెలిపారు.

ఉదయం 7 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, 9.30 గంటలకు లక్ష్మీగణపతి హోమం, సాయంత్రం 6.30 గంటలకు సంకటహార గణేశ చతుర్థి వ్రతం, రాత్రి 8.30 గంటలకు తీర్థప్రసాద వితరణ, అన్న సమారాధన దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 - (ప్రభాతవార్త): జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజు భౌతికశాస్త్రం (ఫిజిక్స్) పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగిందని డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 12,341 మందికి గాను 12,292 మంది విద్యార్థులు హాజరయ్యారు. 49 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డీఈవో వెంకటేశ్వర చారి నాలుగు కేంద్రాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ 19 పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని చెప్పారు. ప్రైవేట్ విద్యార్థులు 375 మందికిగాను 328 మంది విద్యార్థులు హాజరయ్యారు. 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## ఉచిత కోచింగ్ కోసం ధృవీకరణ పత్రాల పరిశీలన



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 26 - (ప్రభాతవార్త): ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, గ్రూప్2, గ్రూప్3కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అనసూయ, ఏఎస్‌సీడబ్ల్యూ లక్ష్మణరావు, శివ భాస్కర్,ఆఫీస్ సిబ్బంది దగ్గరుండిఅభ్యర్థుల ధృవీకరణపత్రాలను పరిశీలించారు. 30 మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. స్థానిక కొత్తగూడెం అంబేద్కర్ భవన్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది.

## ధర్మభిక్షం గౌడ్ వర్ధంతి

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతిని స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్,గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు గౌడ్, బొడిగ వెంకన్న గౌడ్, రంగ స్వామి గౌడ్, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి





జూలూరుపాడు, మార్చి 26 - (ప్రభాతవార్త): మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను మంగళవారం ఖమ్మం పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లకు సంబంధించి విద్యుత్ సౌకర్యం, వాష్ రూమ్‌లు, ప్రహరీగోడలు, మంచినీటి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవికాలం అయినందున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలకు సమయం ఉన్నందున మోడల్ పోలింగ్ బూత్‌లు తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలనన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీవో తులసీరాం, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా గంధం

కొత్తగూడెం, మార్చి 26 - (ప్రభాతవార్త): బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణం గాజులరాజం బస్తీకి చెందిన సీనియర్ నాయకులు గంధం మల్లికార్జున్‌రావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ... త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఎస్పీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.



అదే విధంగా నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కో ఆరినడనేటర్ మాతాపురం బాలన్న, రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మిక సమస్యలపై ఐఎన్‌టీయూసీ వినతి

కొత్తగూడెం, మార్చి 26 - (ప్రభాతవార్త): సత్తుపల్లి జేవీఆర్ సీహెచ్‌పీ ఉద్యోగుల ఆరోగ్యం, సంరక్షణను



దృష్టిలో పెట్టుకొని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆదేశాల మేరకు డీవైజీఎం సోమశేఖర్‌కి ఇంచార్జి పిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. జేవీఆర్ సీహెచ్‌పీలో పనిచేసే ఉద్యోగుల కోసం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఉద్యోగుల పనివేళల్లో మార్పులు చేయాలని అన్నారు. ఉద్యోగస్తుల సంరక్షణ దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్న ప్రదేశాల్లో కూలర్లు ఏర్పాటు చేయాలని, సీఆర్పీ ఏరియాలో మంచినీటి సౌకర్యం, వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, నగేష్, రమేష్, ఈశ్వర్, చంద్రమౌళి, రాజమౌళి, శంకర్, మోహన్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, చందు, రాజమౌళి, వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

**- మోడీని గద్దె దింపే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలి- బీజేపీని నిలువరించేది కమ్యూనిస్టులే**

**- ఎమ్మెల్యే కూనంనేని**




పాల్వంచ, మార్చి 26 - ప్రభాతవార్త:

రాష్ట్రంలో బీజేపీ అడుగుపెట్టకుండా నిలువరించే సత్తా కమ్యూనిస్టులకే ఉందని, సిట్టింగ్ స్థానాల్లోనూ బీజేపీ అబ్యర్థులు గెలవకుండా ప్రజలను చైతన్యవంతం చేసి అడ్డుకొని తీరుతామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగింది. పదేళ్ల మోడీ పాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని, కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా ఉంటున్నారన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, బీజేపీ పాలిత యూపీఏ అనుకూల రాష్ట్రాలకు దోచిపెడుతూ తెలంగాణ పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో బీజేపీయేతర అభ్యర్థులదే విజయాన్ని సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, డి.శేషయ్య, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, భూక్యా దస్రు, వట్టికొండ మల్లికార్జున్, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మరోసారి మోడీ పరిపాలన రావాలి





## తాండ్ర వినోద్‌రావుకు ఘనస్వాగతం

కార్పొరేషన్,మార్చి26,ప్రభాతవార్త:-

భారతీయజనతాపార్టీ ఖమ్మంజిల్లా పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు బిజేపినాయకులు,కార్యకర్తలు మంగళవారం ఘన స్వాగతం పలికారు.హైద్రాబాద్ నుంచి వచ్చిన ఆయనకు నాయకన్‌గూడెం దగ్గర ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి కార్లలో ర్యాలీగా ఖమ్మం కాల్వఒడ్డు వద్దకు చేరుకోగానే వందలాది యువ కార్యకర్తలు బైక్‌ర్యాలీతో స్వాగతం పలికారు.జైశ్రీరామ్, జై మోడీ, జై వినోద్‌రావు నినాదాలతో ఖమ్మం మార్మోగింది. మయూరిసెంటర్, జెడ్‌పి సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు.అనంతరం బిజేపి కార్యాలయంలో మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పోరాడతామని క్లస్టర్ కన్వీనర్ ధర్మారావు చెప్పారు. ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచి మోడీ సర్కార్ 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు చేస్తామని జిల్లా అధ్యక్షుడు గెల్లా సత్యనారాయణ వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని ఈ సందర్భంగా వినోద్‌రావు అన్నారు. మోడీ ప్రభంజనం తెలంగాణలో కూడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ఈ సారి ఖమ్మంలో కమల వికాసం తథ్యం అన్నారు.ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెళ్లినా ఎక్కడికి వెళ్లినా ప్రజలు,యువత,మహిళలు, రైతులు, రైతు కూలీలు బాజపా, మోడీలకు బ్రహ్మరథం పడుతున్నారనా న్నరని చెప్పారు. ఖమ్మం పార్లమెంటుటో బాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ,హోంశాఖ మంత్రి అమిత్‌షా,జాతీయ అధ్యక్షులు జెసి నడ్డా, రాష్ట్ర అద్యక్షులు కిషన్‌రెడ్డి,జాతీయ నాయకులు సుధాకర్‌రెడ్డి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యాం రాథోడ్,నున్నరవి,ఆసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, వేణుగోపాల్‌రెడ్డి, కొవ్వూరు నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మందడపు ప్రభాకర్‌రెడ్డి, మారుతి ప్రసాద్,జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలను వెంటనే మంజూరి చేయాలి

## డిఆర్‌డిఓకు వినతి

ఖమ్మం,మార్చి26, ప్రభాతవార్త:-

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు బిఎఫ్‌టిలకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలను మంజూరి చేయాలని ప్రతి నెల1వతేదిన జీతాలు చెల్లించాలని కోరుతూ ఖమ్మంజిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అద్యక్షులు పగిడపల్లి మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌డిఓఆర్ సన్యాసయ్యకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్‌డిఓ స్పందిస్తూ మీ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ నజీర్, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్, కోశాధికారి ఆదుర్తిరమేష్, ఉపాధ్యక్షులు దండాల నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీలు బి.డేవిడ్‌రాజు, ఎల్ నాగరత్నం,ప్రచార కార్యదర్శిలు సపావత్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు



పి.విజయలక్ష్మి,వేల్పుల ముత్తయ్య, ఎస్.గోపాల్, ఏ.సౌజన్య,సభ్యులు బంధం లక్ష్మినారాయణ,తుమ్మల ప్రవీణ్, ఉష,మమత, రాజు,చారి,హుస్సేన్,కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## సైడ్‌డ్రైన్, బస్టాండ్, మూత్రశాల, కరెంటు లైను ఏర్పాటు చేయాలి



ములకలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో సైడ్‌డ్రైన్, 33/11కేవీ కరెంటు లైన్ మార్పు, మూత్రశాల, బస్టాండ్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ములకలపల్లి మండల అఖిలపక్ష నాయకులు మంగళవారం అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించి ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి అభివృద్ధికి సంబంధించి నిధులు తీసుకువస్తానని, మీరు అడిగిన సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదంటూ వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు పువ్వాళ్ల మంగపతి, డాక్టర్ వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, పువ్వాల లలితారావు, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవి, ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, వర్తకసంఘ నాయకులు కొదుమూరి వీరగోపాల్ తదితరులు ఉన్నారు.

## క్రీడాపాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

పాల్వంచ రూరల్, మార్చి 26 - ప్రభాతవార్త:



క్రీడా పాఠశాల కిన్నెరసానిలో క్రీడాపాఠశాలల ఎంపికల్లో భాగంగా ఫైనల్ ఎంపిక ప్రక్రియను మంగళవారం అధికారులు చేపట్టారు. క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, హెచ్‌ఎం చందు పాల్గొని ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, భధ్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో




నిర్వహించబడుతున్న మోడల్ క్రీడా పాఠశాల బాలురు కిన్నెరసాని, బాలికలు కాచనపల్లిలో 6వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు పొందనున్నారు. మొదటి రోజు ఎంపికలు విజయవంతంగా పూర్తయ్యాయి. బాలబాలికలు కలిపి 110 మంది హాజరయ్యారు. ఎంపికలకు పర్యవేక్షకులుగా కొమరం, వెంకటనారాయణ, ఏఎస్‌వో నాగేశ్వరరావు, బాలుర ఇంచార్జి బుగ్గ వెంకటేశ్వర్లు, బాలికల ఇంచార్జి అన్నం వెంకటేశ్వర్లు, బ్యాటరీ టెస్టు ఇంచార్జిలు వెంకటేశ్వర్లు, రాంబాబు, నరసయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, మోతీలాల్, శిరోమణి, హాతీరాం, రవి, ముత్తయ్య, రాంబాబు, కోచ్‌లు నాగరాజు, వాసు పాల్గొన్నారు.

# వర్జీనియా రైతుకు.. కాసుల వర్షం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఈసారి వర్జీనియా మార్కెట్ మంచి ధరలను అందిస్తున్నదని సగటు రైతు సంబరపడుతున్నాడు. మొదటి గ్రేడ్ పొగాకు కిలో్గ్రాము ధర గరిష్ఠంగా రూ.237 గా ట్రేడవడంతో ఉత్పత్తిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. గత ఏడాది ఇదే క్వాలిటీకి రూ.190 పలికింది. మొక్కలనుంచి మొదటి దశలో సేకరించిన ఆకులకు ఈ దశ ఎత్తుకున్నట్లు చెబుతున్నారు. ఒక్క ఎన్ఎల్ఎస్ (ఉత్తరాంధ్ర తేలిక నేలలు) పరిధిలోనే ప్రస్తుత సీజన్‌కి ప్రొడక్షన్ టార్గెట్ 42 మిలియన్లు కాగా.,అత్యధికంగా 67 మిలియన్ల అదనపు పంట పండినట్లు తెలుస్తున్నది. ఇంచుమించు లక్ష్యానికి మించి 25మిలియన్ల వర్జీనియా పొగాకు ఉత్పత్తి జరిగినప్పటికీ.,విదేశీ ఆర్డర్లు సమృద్ధిగా ఉన్నకారణంగా., రైతులు ఆశించినదానికన్నా ఆదాయాలు సమకూరనున్నట్లు వేలంకేంద్రాల్లో పండుగ వాతావరణం కనిపిస్తున్నది. నిజానికి 2023-2024 పొగాకు సీజన్ ఆందోళనకర వాతావరణంతో మొదలయింది. నాట్లు పూర్తయిన వారం రోజులకే భారీ తుఫాను సంభవించి.,పెద్దఎత్తున పంట నష్టం సంభవించింది. రైతులు ఏమైపోతారోననే ఆందోళనలతో ప్రారంభమైన పంటసీజన్.,కొనుగోళ్ళ నాటికి సుఖాంతమైంది. అకాల వర్షాలకు దెబ్బతిన్నట్లు కనిపించినప్పటికీ.,రైతుల మేలైన యాజమాన్య వ్యవసాయ పద్ధతుల కారణంగా పంటలు కోలుకుని అత్యధిక దిగుబడులిచ్చాయి. తదనుగుణంగా గడచిన ఐదారేళ్ళలో లేనటువంటి గిట్టుబాటు ధరలు పేదల కుటుంబాల్లో కాంతులు నింపుతున్నాయి. మన తెలంగాణా భూభాగంలో పండే వర్జీనియా పొగాకు ఎన్ఎల్ఎస్ పరిధిలోకి వస్తుందనే విషయాన్ని ఇదివరకు చాలాసార్లు చెప్పుకున్నాం. ఇక్కడి ఉత్పత్తుల కొనుగోళ్ళన్నీ ఆంధ్రాలోని జంగారెడ్డిగూడెం వేలం కేంద్రంలోనే ట్రేడవుతాయి. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌తోనే ముడిపడి ఉంటుంది. మూడవదశలో అంటే ఈనెల 14న ఒంగోలు, టంగుటూరు, కలిగిరి, పొదిలి, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం వేలం కేంద్రాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా రాజమండ్రి లోని కేంద్రపొగాకు పరిశోధనా స్థానం ఒక డ్రాఫ్ట్‌ని విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సారి వర్జీనియా పొగాకుకు మంచి డిమాండ్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. చైనా. బ్రెజిల్ తరువాత భారతదేశానికి పొగాకు ఉత్పత్తిలో మూడవ స్థానం దక్కుతుందని వివరించారు. మొత్తం 15రాష్ట్రాల్లో "ఫ్లూక్యూరెడ్ వర్జీనియా(ఎఫ్‌సివి)" పొగాకుని సాలీనా 750 మలియన్ కిలోలు ఉత్పత్తి చేస్తున్నామని పేర్కొన్నారు. బీడీలు,హుక్కా,చూయింగ్,సిగరెట్ల తయారీకి ప్రధానంగా అత్యంత నాణ్యతగల మన పొగాకు ఎగుమతి అవుతుందని, 2022-2023 ఆర్థిక సంవత్సరానికి కేవలం పొగాకు ఎక్స్‌పోర్ట్‌మీద మన దేశానికి రూ.9740 కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు.

**మొదటి గ్రేడ్ కిలో ధర రూ.237**
**రూ.10వేల కోట్ల విదేశీ ఎగుమతులు**
**ఆల్‌టైం రికార్డులతో కొనుగోళ్ళు ముమ్మరం**



# మహిళా ఓటర్లపై కాంగ్రెస్ గురి



**వడ్డిలేని రుణాలతో కాంగ్రెస్ గాలం...!! గ్యారెంటీల సమ్మోహనాస్త్రం పనిచేస్తుందా...!!**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా మహిళలను ఆకర్షించిన గ్యారెంటీలకు తోడు తాజాగా వడ్డి లేని రుణాలతో కాంగ్రెస్ మహిళా ఓటర్లకు గాలం వేస్తోంది...వడ్డిలేని రుణాలు ఇచ్చేందుకు కార్యచరణను కూడా రేవంత్ సర్కార్ మొదలుపెట్టింది...స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా సంఘాలు తదితర పొదుపు సంఘాలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో వడ్డిలేని రుణాలు,పావలా వడ్డి రుణాలు ఇచ్చారు.సొంత రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ సర్కార్ వచ్చిన తర్వాత వడ్డిలేని రుణాలు మహిళలకు అందలేదు.కాగా మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత పొదుపు సంఘాల్లోని మహిళలందరికి వడ్డిలేని రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి మహిళ ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో కాంగ్రెస్ పడింది.ఒక ఖమ్మం జిల్లాలోనే 25032 స్వయంసహాయక సంఘాలు ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా 1018 గ్రామ సమాఖ్యలు ఉండగా వాటి ద్వారా స్వయం సహాయక సంఘాలు 25032 ఏర్పడి పనిచేస్తున్నాయి.ఆయా సంఘాల్లో మొత్తం 2లక్షల58వేల336 మంది మహిళలు ఉన్నారు. ప్రభుత్వం వడ్డి లేని రుణాలు ఇస్తే ఈ మొత్తం మహిళలకు లబ్ది చేకూరుతుంది. వీరు గాక పట్టణాల పరిధిలో కూడా పొదుపు సంఘాలు అనేకం ఉన్నాయి.ఒక జిల్లాలోనే ఇంత మంది మహిళలు ఉంటే రాష్ట్రంలోని 31జిల్లాలో సుమారు 70 నుంచి 80లక్షల వరకు ఉంటారని కొందరు అంచనా వేస్తున్నారు.ఈ పదకం ద్వారా మహిళ ఓట్లను పొందేందుకు వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పధకం అమలుకు శ్రీకారం చుట్టిందనే వాదన వినిపిస్తోంది.

**- గ్యారెంటీల సంమ్మోహనాస్త్రం పనిచేస్తుందా...?**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు అన్ని మహిళలను ప్రభావితం చేసేవిగానే ఉన్నాయి.గత ఆసెంబ్లీ ఎన్నికల్లో ఈ గ్యారెంటీలు కాంగ్రెస్ గెలుపుకి ఒక సంమ్మోహనాస్త్రంగా పనిచేశాయని కాంగ్రెస్ నేతలు బలంగా నమ్ముతున్నారు.మరి ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గ్యారెంటీల హస్త్రం పనిచేస్తుందా లేక మహిళా ఓటర్లు ఆధరణ కరవవుతుందా అనే అంశంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.మహిళ ఓటర్లే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల అమలు చేస్తోంది.గృహాలక్ష్మి పథకం క్రింద ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారు.గృహాజ్యోతి పథకం క్రింద భారీ సబ్సిడితో వంట గ్యాస్ సిలిండర్ రూ.500/-లకే వచ్చేలా అమలు చేస్తున్నారు.అదే విధంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి జిరో బిల్ ఇస్తున్నారు.అంటే ఫ్రీ కరెంట్ అమలు చేస్తున్నారు.అదే విధంగా అన్నింటి కంటే ముందు మహిళలను ఆకట్టుకునే విధంగా ఫ్రీ బస్ ప్రయాణాన్ని అమలు చేస్తున్నారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ప్రధానంగా మహిళలను ఆకర్షించే పధకాలనే ముందుగా అమల్లోకి తీసుకువచ్చింది.ఇప్పుడు తాజాగా వడ్డి లేని రుణాలు అమలు కూడా నేరుగా మహిళలను ప్రభావితం చేసే పధకమేనని పరిశీలకులు అంటున్నారు.ఈ అంశాలన్నీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కలిసి వస్తాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

**-గ్యారంటీల అమలుపై బిఆర్ఎస్ విమర్శలు-**

ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలపై బిఆర్ఎస్ నేతలు ఘాటు విమర్శలు గుప్పిస్తున్నారు.వాగ్దానం చేసిన గ్యారెంటీల్లో ఒకటి అమలు చేయడం లేదని రైతుభరోసా,ఏ క్యాటగిరికి ఇస్తారో స్పష్టత లేదని బిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ ఏయే అంశాలను ప్రచారాస్త్రాలుగా తీసుకొని ప్రజల్లోకి వస్తుందో వేచి చూడాలి. ఖమ్మం జిల్లాలో ఆసెంబ్లీ ఎన్నికల సరళిని పరిశీలించినప్పుడు కాంగ్రెస్ వైపే ఖమ్మం ఓటర్లు ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.అటు బిజెపి,ఇటు బిఆర్ఎస్,కాంగ్రెస్ మూడు ప్రధాన పార్టీల మద్య జరగనున్న ఎన్నికల పోరులో విజయం ఎవ్వరిని వరిస్తుందో వేచి చూడాలి...

# తేటతెల్లం'

- ఊహాగానాలకు తెర
- హస్తం గూటికే నా పయనం
- కాంగ్రెస్‌లో చేరడం ఖాయం
- రేవంత్ పిలుపు కోసం ఎదురుచూపులు
- పార్లమెంట్ ఎన్నికల్లో స్థబ్ధతగా ఉంటా ..
- నా వెంట వచ్చే వారు రావచ్చు...
- మీ సేవలు మరువలేను
- మీకు అండగా ఉంటా ...
- పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో తెల్లం మనోగతం వెల్లడి

**చర్ల, ప్రభాత వార్త :**

కాంగ్రెస్ గూటికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేరిక దాదాపు ఖరారైంది. ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే తెల్లం బాటలో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు 29 మంది వరకు ఉండవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సందర్భంగా మాట్లాడుతూ .. ఆట మొదలేస్తే బీఆర్ఎస్‌లో కేసిఆర్ కుటుంబం తప్పఎవ్వరూ మిగలరూ అన్న సంకేతాలు ఇస్తూ పరీక్ష హెచ్చరికలు చేస్తున్నారు. పార్టీ మారే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి నుంచి ఎప్పుడు పిలుపు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి మాటల్లో అర్థం అవుతుంది. ఉమ్మడి జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం ఒక్క సీటునే గెలిచిన బీఆర్ఎస్ ప్రస్తుతం ఆ సీటును కోల్పోనుంది. మొదట బీఆర్ఎస్‌లో ఉన్న తెల్లం, పొంగులేటితో కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీలో భద్రాచలం సీటు ఆశించి భంగపడ్డ ఆయనకు అనూహ్యంగా కేసిఆర్ నుంచి పిలుపు రావడంతో బీఆర్ఎస్‌లో చేరి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో మళ్ళీ చేరిన ఆయనకు టిక్కెట్ ఖరారు చేస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని మెజార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. ఒక వేళ తెల్లం గెలిచిన పొంగులేటితో వెళ్తాడని ఆయనకు సీటు ఇవ్వద్దని పార్టీ ముఖ్యనేతలు అధిష్టాన పెద్దల వద్ద మొరపెట్టుకున్నారు. అయినా పార్టీ అధిష్టానం ఆయనకు సీటు ఇస్తే గెలుస్తామన్న ధీమాతో వారి మాటలను పక్కన పెట్టి టిక్కెట్ ఇచ్చింది. కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత మొరపెట్టుకున్న వినకుండా తెల్లం టిక్కెట్ ఇచ్చి తప్పు చేశామని చేతులు కాలినాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అని ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ ఆలోచనలో పడింది. తెల్లం గెలుపు కోసం సాయశక్తులా కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలను ధీటుగా ఎదుర్కొని అహర్నిశలు కష్టపడిన నాయకుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందంగా తయారైంది. వారి పరిస్థితి పార్టీ పెద్దలు ఎంత చెప్పినా వినలేదని అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు ఇక్కడి నేతలు, కార్యకర్తలు ...

**-తేలిపోయిన తెల్లం మనోగతం**

తెల్లం హస్తం గూటిలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఆయన పలు సందర్భాల్లో ఖండించారు. ముఖ్యమంత్రిని కుటుంబసమేతంగా కలవడం, ఆ వెనువెంటనే మణుగూరు సభలో పాల్గొనడం వంటివి చకచకా జరిగాయి. అయినా పార్టీ వీడటం లేదని కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిసానని, కలిసినంత మాత్రాన పార్టీ వీడుతున్నట్లేనా అని బుకాయించారు. కేసిఆర్ వెంటే నా పయనం అని కుండబద్దలు కొట్టిన మరి మీడియా సమావేశంలో వెల్లడించారు. కాగా ప్రస్తుతం ఆయన వ్యవహార శైలి అందుకు భిన్నంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఇటీవల చర్లలో జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాత మధు, భద్రాద్రి జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, నియోజకవర్గ పార్టీ మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న సమావేశానికి తెల్లం గైర్హాజరయ్యారు. తెల్లం గైర్హాజరుపై ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు స్వగ్రామంలో ఓ ముఖ్యమైన కార్యక్రమం ఉందని, అందుకే ఆయన రాలేదని అని దాట వేత ధోరణిలో సమాధానం ఇచ్చారు. నాటిన ఉంచి తెల్లం పార్టీ కార్యక్రమాలలో పెద్దగా పాల్గొన్న దాఖలాలు లేవు.

**-పార్లమెంట్ ఎన్నికల్లో స్థబ్ధతగా ఉంటా ..?**

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్థబ్ధతగా ఉంటానని ఏ పార్టీ తరుపున ప్రచారం చేయనని వెళ్ళడించినట్లు తెలిసింది. బుధవారం చర్లలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ తరుపున ప్రచారం చెయ్యనని ,అలా అని ఏ పార్టీ తరుపున ప్రచారంలో పాల్గొనని స్థబ్ధతగా ఉంటానని అన్నట్లు తెలిసింది. దీంతో తెల్లం మాటలకు విస్తుపోవడం పార్టీ నాయకుల వంతైంది. నిన్నటి వరకు మిమ్మల్నే నమ్ముకుని అసెంబ్లీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం ఎంతో కృషి చేసామని, ఇప్పుడు మీరు పార్టీ మారితే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ సందర్భాన్ని బట్టి ఆయన మాట్లాడుతూ .. తన వెంట వచ్చేవారు రావచ్చు ... ఒకవేళ తనతో రాకపోయినా బీఆర్ఎస్ ఉన్నా .. తన గెలుపు కోసం కృషి చేసిన ఏ ఒక్కరిని మర్చిపోనని అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు ఆ పార్టీకే చెందిన ఒకరిద్దరూ నాయకులు తెలిపారు. ఇన్నాళ్ళు పార్టీని నమ్ముకుని తెల్లం గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులతో పోరాడి కష్టపడి గెలిస్తే మమ్మల్ని ఇలా ఒంటరి చేసి వెళ్లడం జీర్ణించుకోలేకపోతున్నామని కొందరు నేతలు అన్నట్లు తెలిసింది. పార్టీ కేడర్ ఒక వేళ ఆయనతో పార్టీ మారినా మాకు ఏమైనా ఉపయోగం ఉంటుందా అన్న లెక్కలు వేసుకుంటున్నారు. ఒకరిద్దరు నాయకులు పార్టీ మారి మీ వెంట వస్తాం, మాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఇప్పిస్తారా అని తెల్లంని ఇప్పటికే అడిగినట్లు తెలిసింది. పార్టీ పదవులపై ఆయన ఎలాంటి భరోసా ఇవ్వలేకపోతున్నారని సమాచారం. అయితే పార్టీ మారినా, మారకున్నా తమకు ఒరిగేది ఏమీలేదని పార్టీ మార్పుపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలు తెల్లం హస్తం తీర్థం పుచ్చుకునే వరకు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. ఏదేమైనప్పటికి తెల్లం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇవ్వడం కొసమెరుపు.



# ఐటి ఉద్యోగులారా.. ఆరోగ్య సమస్యలా ?

**నూటికి 77శాతం - రక్తహీనతతో 11శాతం గంటలకొద్ది కూర్చోవడం వల్లే ఇబ్బందులు**

**రఘునాథపాలెం, మార్చి26,ప్రభాతవార్త:-**

ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ క్రింద పనిచేస్తున్న ఐటి ఉద్యోగులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఉదయం కార్యాలయాల కుర్చిల్లో ఆశీనులై తిరిగి ఇంటికి ఎప్పుడు చేరుకుంటామో తెలియని పరిస్థితుల్లో కంప్యూటర్లకు అతుక్కుపోయి కొత్త రోగాలు కొని తెచ్చుకుంటున్నారు.ఐటి రంగం అంటేనే పరిగెడుతూ యువతి యువకులు ఈ రంగం మీదనే దృష్టిసారించి ఉపాధి పొందుతున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఐటి ఉద్యోగుల్లో చాలా మంది వివిధ రకాల వ్యాదులతో ఇబ్బందులు పడుతున్నట్లు హెచ్‌సిఎల్ హెల్త్‌కేర్ సంస్థ సర్వేలో వెల్లడైనట్లు సమాచారం.నూటికి 77శాతం మంది ఆనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.పనివేళల్లో విరామం లేక ఊబకాయం పెరిగి షుగర్ వ్యాదిగ్రస్తులవుతున్నారు.వీరితో పాటు రక్తహీనత తగ్గిన వారిలో సైతం 11శాతం మంది ఆ కోవకు చెంది ఉన్నారు.జంక్‌పుడ్, సరైనసమపాలల్లో ఆహారం తీసుకోకపోవడం వల్ల పలు సమస్యలకు కారణమవుతున్నారు.నిద్రలేకపోవడం,మద్యం తీసుకోవడం,సిగరేట్లు వల్ల కూడా ఆనారోగ్యభారీన పడుతున్నారు.వీరితో పాటు వివాహం చేసుకున్నవారి సైతం సంతానలేమితో సమస్యలు సైతం కొని తెచ్చుకుంటున్నారు.కార్యాలయాల్లో పనిభారం పెరిగి మధ్యాహ్న సమయంలో బోజనం అనంతరం తిరిగి రాత్రి వరకు అదే సీట్లో కూర్చొని విరామం వైపు కూడా చూడకుండా ఐటి ఉద్యోగులు వీధుల్లో మునిగిపోయారు. ప్రధానంగా కంటిచూపు మందగించి తక్కువ వయస్సులోనే కంటి అద్దాలు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.గల్లి నుండి ఢిల్లీ వరకు ఐటి రంగంలో పెరుగుతున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా నిద్రలేమి నుంచి రాత్రి నిద్రించే వరకు చేతిలో చరవాణి,ల్యాప్‌టాప్‌లతో మునిగిపోతున్నారు. ఈ రంగంలో ఉద్యోగం కోసం చేరిన నాటి నుంచి చాలా మంది వివిధ రకాల వ్యాదుల్ని దృష్టిలో పెట్టుకొని చాలా మంది ఐటివైపు నుంచి మొదట్లో దృష్టి మళ్లించినప్పటికి క్రమేపి నిష్క్రమించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.




# క్రికెట్ బెట్టింగ్‌లు

- చేతులు మారుతున్న కోట్ల రూపాయలు
- యువతను లక్ష్యంగా చేసుకునే అక్రమార్కుల ఆగడాలు
- రోడ్డున పడుతున్న వేల కుటుంబాలు
- అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న యువతరం
- కొరవడుతున్న నిఘా వ్యవస్థ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::**

ప్రతి ఏడాది జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు బెట్టింగ్ ముఠాలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ముఖ్యంగా యువతకు క్రికెట్‌పై ఉన్న మక్కువను మణీగా చేసుకునేందుకు బెట్టింగ్ రాయుళ్ళు పెచ్చుమీరుతున్నారు. మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ యువతకు లాభాల ఎర వేసి బెట్టింగుల వలలోకి లాగి అప్పుల పాలు చేస్తున్నారని పలు కుటుంబాల ఆవేదనలు కోకొల్లలు. ఈ అక్రమార్కులకు జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు పాల్వంచ, మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, బూర్గంపహాడ్ మండలం తదితర ప్రాంతాల్లో మ్యాచ్ ప్రారంభానికి మునుపు ఫలానా జట్టు గెలుస్తుందనే ముందుగానే బెట్టింగ్‌లు కాస్తున్నారు. అర్ధరాత్రి 11 గంటల సమయంలో మ్యాచ్ ముగిసిన తరువాత ఫలితంగా రాగానే గెలుపోటముల ఆధారంగా నగదు బదిలీ జరుగుతుంది. ఈ వ్యసనానికి బానిసగా మారి యువకులు తమ వద్ద ఉన్న నగదుతో పాటు బైక్‌లు, ఇతర వస్తువులను సైతం తాకట్టు పెట్టి గేమ్ ఆడుతున్నారు. మరి కొందరు ఈ బలహీనతను వదులుకోలేక దొంగతనాలకు సైతం పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులు అత్యంత చాకచక్యంగా పోలీసులు వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారు. సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్స, కంప్యూటర్ల ద్వారా ఈ తతంగాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం సీజన్ జట్ల మధ్య మ్యాచ్‌లో ఆసక్తికరంగా సాగుతున్నాయి. పేకాట, బ్రాకెట్, మట్కా వంటి జూదాల సరసన ఐపీఎల్ మ్యాచ్‌లు కూడా చేరిపోయాయి.

పోలీసులు పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేస్తే అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయవచ్చునని, తద్వారా యువత పెడదారి పట్టకుండా కాపాడవచ్చునని మేధావులు పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు కూడా ఈ సీజన్‌లో తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించి ఈ వ్యవసానికి దూరంగా ఉండేలా చూడాలని, అవసరమైతే పోలీసు కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచిస్తున్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లోని యువత ఫోన్‌ల ద్వారా వాట్సాప్ ద్వారా బెట్టింగ్‌లు పెట్టి మ్యాచ్ అయిపోయిన అనంతరం నగదు చేతులు మారుతున్నాయని యువత అప్పులు పాలవుతున్నారు.

ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌కు ఈ స్థాయిలో నగదు చేతులు మారితే రానున్న రెండు వారాల్లో క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్స్, ఫైనల్స్ వంటి మ్యాచ్‌లు జరుగుతున్నందున పోలీసు శాఖ మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారికి చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆన్‌లైన్ సెంటర్‌కు వెళ్ళి క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొంటున్న వారిపై అధికారులు స్పందించి ఆన్‌లైన్ బెట్టింగ్‌లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి

**-కోల్ లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు ఎమ్మెల్యే పాయంకు వినతి**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 26 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వేబ్రిడ్జి కోల్ లారీ లోడింగ్ అన్‌లోడింగ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులను సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని కోరుతూ మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల రాజబాబు, కృష్ణ, సీహెచ్ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, గాండ్ల సురేష్, సుధాకర్, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**-మణుగూరు బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ యానివల్ డే వేడుకల్లో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 26 :*



విద్యార్థులు ఇష్టపడి చదవాలని జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే విద్యతోనే సాధ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ యానివల్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆర్థిక సహాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 26 :*



మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనిత వైభవ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసరావుకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, బండారు నర్సింహారావు, సీహెచ్ శేషుకుమార్, కె.రాజేంద్రప్రసాద్, అంజలీ, మిట్టపల్లి శ్యామ్, బ్రహ్మయ్య, రమేష్, మురారీ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవరోజు పదిపరీక్షలకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

*అశ్వాపురం,మార్చి26,(ప్రభాతవార్త).*



పదవతరగతి వార్షిక పరీక్షలలో భాగంగా ఐదవరోజు మంగళవారం నిర్వహించిన ఫిజిక్స్ పేపర్‌కు మల్లెలమడుగు జిల్లా పరిషత్ పాఠశాల కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖా దికారి వీరస్వామి తెలిపారు.అన్ని సబ్జెక్ట్‌లకు ఒక పేపర్ నిర్వహిస్తుండగా, సైన్స్ పేపర్ ఫిజిక్స్ బయాలజీ రెండు పేపర్లుగా నిర్వహిస్తున్నారు. గురువారం బయాలజీ పేపర్ పరీక్ష జరుగనుంది. మండల వ్యాప్తంగా 215మంది పదవతరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అశ్వాపురం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రెండుచోట్ల పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.అశ్వాపురంలో 105మంది మల్లెలమడుగులో 110మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. పరీక్షాకేంద్రాలలో పోలీసు బందోబస్తు మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు మండలంలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.

## సింగరేణిలో ప్రమాదాలకు యాజమాన్యం బాధ్యత వహించాలి

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 26 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జరుగుతున్న వరస ప్రమాదాలకు యాజమన్యమే బాధ్యత వహించాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల ఏరియాలో వరస ప్రమాదాలు జరుగుతున్నాయని అయినప్పటికీ యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కొంత కాలంగా సేఫ్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహించడం లేదని పలురకాల సాకులతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. పీకేఓసీ, మణుగూరు ఓసీ, కేపీయూజీ, ఇతర డిపార్టుమెంట్లలో సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ యాజమాన్యం స్పందించడం లేదని అన్నారు. ఏరియా అధికారులకు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల భద్రతపై లేదని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శులు గట్టయ్య యాదవ్, ఎస్.రాములు, షాబుద్దీన్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపే బార్ అసోసియేషన్ ఎన్నికలు

*ఖమ్మం లీగల్, మార్చి26, (ప్రభాతవార్త):-*

మంగళవారం బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న జరిగే బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉదయం 9.00గంటల నుండి సాయంత్రం 4.30వరకు జరుగుతాయని వారు తెలియజేశారు.ప్రతి ఒక్క ఓటరు రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీ చేసిన ఐడికార్డును, బార్ అసోసియేషన్ జారీ చేసిన ఐడికార్డుగాని తీసుకురావాలని వారు సూచించారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావడం పూర్తిగా నిషిద్ధమన్నారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వారి ఆదేశాల ప్రకారం బార్ కౌన్సిల్ వారి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం వారు పంపిన ఓటరు లిస్టులో పేరు నమోదుకాబడి, బార్ అసోసియేషన్‌లో మెంబర్‌షిప్ తీసుకున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అర్హులని,బార్ అసోసియేషన్‌లో మెంబర్‌షిప్ తీసుకొని ఏఐబిఈ క్వాలిఫై అయి బార్ కౌన్సిల్లో మెంబర్‌షిప్ లేకుండా ఉన్న వారు డిక్లరేషన్ ఇచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.డిక్లరేషన్ ఫారాలను ఎన్నికల అధికారులకు ఇవ్వాలని, సభ్యులు అందరూ పై సూచనలను పరిగణలోకి తీసుకుని ఎన్నికలను సజావుగా జరగటానికి సహకరించాలని ఎన్నికల అధికారి తెలిపారు.బరిలో నిల్చొని అభ్యర్థులు అధ్యక్ష పదవికి పోటీపడుతున్న అభ్యర్థులు కన్నెబోయిన నాగేశ్వరరావు, నేరెళ్ళ శ్రీనివాసరావు,చిలుకూరి స్వర్ణకుమారి,ప్రధాన కార్యదర్శి పదవికి కొండపల్లి శ్రీనివాస్‌చౌదరి,చింతనిప్పు వెంకటేశ్వరరావు, గ్రంధాలయ కార్యదర్శి పదవికి కన్నెగంటి గోపి,దేవరకొండ కళ్యాణిలు పోటీలో ఉన్నారు.

## ప్రశాంతంగా సాగిన పది పరీక్షలు

*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :*

భద్రాచలం పట్టణంలో మంగళవారం పది పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. విద్యార్థులు భౌతికశాస్త్ర పరీక్షను రాసారు. పట్టణంలోని నాలుగు సెంటర్‌లకు గాను మొత్తం విద్యార్థులు 1154 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 1129 మంది విద్యార్థులు పరీక్షలను రాసారు. 25 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. స్థానిక నన్నపనేని మోహన్ జడ్పీహైస్కూల్ పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 257 మంది విద్యార్థులు పరీక్షలు రాగారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా బాలికోన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 259 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 263 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 262 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడు. సెయింట్‌పాల్స్ పాఠశాలలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 238 మంది విద్యార్థులు పరీక్ష రాసారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. టీటీడబ్ల్యూఆర్ఎల్ పాఠశాలలో 131 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 113 మంది విద్యార్థులు పరీక్ష రాసారు. 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరికి కేంద్రాల్లో మంచినీటి వసతి, తాత్కాలిక వైద్యశిబిరం తదితర ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులు కల్పించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్‌లు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*

రైతు అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలచే రైతు నేస్తం పేరుతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. రైతులకు నేరుగా సలహాలు, సూచనలు దృశ్య మాధ్యమం ద్వారా రైతులకు చేరాలనే సంకల్పంతో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ రకాల సమగ్ర వ్యవసాయ యాజమాన్యం గురించి, పశు సంరక్షణ గురించి శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలను చర్చించారు. పశు సంరక్షణతో పాటు వివిధ పంటల గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, ఏఈవోలు జెవిడి ప్రసాద్, రవితేజ రెడ్డి, నాగ వైష్ణవి, రైతులు మారం శ్రీనివాసరెడ్డి, కైపు రోశిరెడ్డి, గాదె నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మహబూబాబాద్,మార్చి26,(ప్రభాతవార్త)

అనంతాద్రి శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు మహాపూర్ణాహుతి, చక్రతీర్థోత్సవం, మహా కుంభ ప్రోక్షణ, వసంత ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9గంటలకు నిత్య హవనం, మహా సుదర్శన ఇష్టి, మహా పూర్ణాహుతి, వసంతోత్సవం, నివేదన వేదవిన్నపం నిర్వహించారు. సాయంత్రం 5గంటలకు శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, దేవతోద్వాసనం, పుష్పయాగం, ద్వాదశారాధన, ధ్వజారోహణ, సప్తావరణం, నివేదన పవళింపు సేవ, ఋత్విక్ సన్మానం, మహదాశీర్వచనం, ఉత్సవసమాప్తి నిర్వహించి



భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ నూకల రాంచంద్రారెడ్డి నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు, శ్రావణ్‌కుమారాచార్యులు, విజయ్ కుమారా చార్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించిన కేసులో జైలుశిక్ష, జరిమానా

మరిపెడ,మార్చి26,(ప్రభాతవార్త)



మున్సిపాలిటీకి చెందిన ఒ వ్యక్తికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.500జరిమానా విధించినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2014సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన బండి వేణు తండ్రి సత్యం సర్వే నెంబర్ 469లో 151 గజాల భూమిలో ఇంటి నిర్మాణం చేస్తుండగా నాసర్ల ఎలమంచమ్మ భర్త వెంకయ్య అను ఆమె అడ్డుకోగా బండి వేణు అదేసంవత్సరం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై ఆర్.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నాసర్ల ఎల మంచమ్మకు ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.500జరిమానా విదిస్తూ తీర్పుఇచ్చారన్నారు. కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.

## బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన నవీన్‌రావు

మహబూబాబాద్,మార్చి26,(ప్రభాతవార్త)

పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా మంగళవారం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుడుంబా తయారీపై చర్యలు చేపట్టాలి

గార్ల, మార్చి26 (ప్రభాతవార్త):



గార్ల మండల పరిధిలోని బుద్దారం తండా గ్రామంలో గుడుంబా తయారిపై చర్యలు చేపట్టాలని డోర్నకల్ మండల కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి నానియాదవ్ కోరారు. గుడుంబా తయారి నియంత్రించాలని పిర్యాదులో పేర్కొంటు మంగళవారం గార్ల స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎన్. జీనత్ కుమార్ కు అందించారు. బుద్దారం తండాలో నాటుసారి తయారితో సమీపంలో ఉండే డోర్నకల్ మండల పలు పరిసర ప్రాంతాల ప్రజలు గుడుంబా సేవించి వచ్చి గొడవలు పడటమే కాక కుటుంబాలలో భార్యభర్తల మధ్య గొడవల ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుద్దారం తండాలో గుడుంబా స్థావరాలపై చర్యలు తీసుకొని గుడుంబాకు బానిసై కుటుంబాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని వినతి పత్రంలో పేర్కొంటు కోరారు.


## కార్మికరంగ హామీలను నెరవేర్చాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి26,(ప్రభాతవార్త)

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చి కార్మికుల సమస్యలను తీర్చాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయిందని కార్మికవర్గం పట్ల రాష్ట్రప్రభుత్వం వైఖరిని బహిర్గతం చేయాలన్నారు. పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా రాయితీలు ఇస్తామని, పరిశ్రమలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పెట్టుకోవచ్చని తెలిపారు గాని శ్రామికుల జీవన ప్రమాణాలకు రాష్ట్రప్రభుత్వం భరోసా ఇస్తుందని చెప్పకపోవడం సమంజసం కాదన్నారు. 73రంగాలకు జీవోలు జారీచేసి గెజిట్ ఇచ్చారని కాని 15సంవత్సరాల క్రితం బేసిక్‌లకు 1768విడిఏ పాయింట్లకు ఆయా షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ జీఓలకు వర్తించే రేట్ల ప్రకారం కొత్త బేసిక్ నిర్ణయించి ప్రస్తుతం పొందే వేతనానికి కొత్త డిఏ పాయింట్లు కలిపారని దీనివల్ల పెరిగిన వేతనం శూన్యం అన్నారు. రాష్ట్రప్రభుత్వం కార్మిక సమస్యలపై కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పి.రాజారావు, ఎస్.వి రమణ, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, శ్రీనివాస్, నాగన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండాకు వెళ్లే దారి అన్యాక్రాంతం



చెన్నారావుపేట, మార్చి 26, (ప్రభాతవార్త)

రైతులు నిత్యం పంటపొలాల సాగుకోసం, తండాకు వెళ్లే దారి అన్యాక్రాంతం అవుతున్న సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామ పరిధిలో నెలకొంది. బాపునగర్ గ్రామ శివారులో భగవాన్‌తండా ఉందన్నారు. ఈ ప్రాంతానికి నిత్యం సమీపంలోని అమీనాబాద్, బాపునగర్, భగవాన్‌తండావాసులు వెళ్లివస్తుంటారన్నారు. కాగా ఇట్టి రహదారి చెంతనే ఉన్నటువంటి ఓ వ్యక్తి అక్రమంగా కబ్జా చేస్తున్నాడన్నారు. ప్రతి యేటా మట్టిని తవ్వుతు రోడ్డును క్రమంగా ఆక్రమిస్తున్నాడన్నారు. శంకరంతండాకు చెందిన రాజు అనే వ్యక్తి ఇట్టి దారిని కబ్జా చేస్తున్నాడన్నారు. స్థానిక రైతులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దారిని పరిశీలించేందుకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ స్వామి అక్కడికి చేరుకున్నారన్నారు. కొంత మంది వ్యక్తులు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌ను సైతం దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించారన్నారు. ఆర్ఐ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు జేసీబీ వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్లు వారు తెలిపారు. రహదారిని ఆక్రమించుకోవడమే కాక దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఊరుగొండ నారాయణ, సంపత్, రాజు, బద్రయ్య, కుమారస్వామిలు పేర్కొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పొంగులేటి ప్రసాద్‌రెడ్డికి ఎంపీ టికెట్ కోసం పూజలు



ఇల్లందు,అర్బన్,మార్చి, (ప్రభాతవార్త26:

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఖమ్మం పార్లమెంట్ దక్కటంతో పాటు అత్యధిక మెజారిటీతోగెలుపొందేలా చూడాలని పిఎస్ఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా



నాయకుడు ఆపూనూరి గణేష్ అధ్వర్యంలో మంగళవారం మార్కెట్ శివాలయంలో అయన అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకోవటంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావటంతో కీలక పాత్ర పోషించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో అయన బాధ్యతలుతీసుకున్న ఖమ్మం,మహబూబాద్ పార్లమెంట్ స్థానాలు సైతం అధిక మెజారిటీతో గెలుపొంది దేశంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చే విధంగ భగవంతుడుఅయన ఆశ్వీరదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమిత్ కోరి, రాంబాబు, రాజీవ్, అయ్యప్ప, రాజశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):

మంగళవారం బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో బీజేవైఎం నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్ అధ్యక్షతన నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఆకుల రవీందర్, శివరాత్రి మహేష్, గంగారం సాయికుమార్, ఏలూరి పవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లోడి మహేష్ గౌడ్, కార్యదర్శులుగా యాస మహేష్, తాటికొండ సందీప్, మల్లెల మహేష్, కోశాధికారిగా చామకూర సాయి, అధికార ప్రతినిధిగా పొన్నగాని సూర్య ప్రకాష్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా లోడి మణికంఠ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటయ్య, బూత్ అధ్యక్షులు వినయ్, మహేష్, బండారు సాయి, ముప్పిడి ప్రవీణ్, బొజ్జ పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

మంగళవారం నల్గొండ జిల్లా రైతు శిక్షణా కేంద్రం నుండి ఏడిఏ ఎం.వీరప్ప రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక నందు వరి పంటపై రైతులు అడిగిన వివిధ సమస్యలపై పరిష్కారం ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ప్రతివారంలో మంగళవారం, శుక్రవారం రైతు నేస్తం కింద రైతు వేదికలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు



*దమ్మపేట, మార్చి 26 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి రైతువేదికలో మంగళవారం జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. ప్రతీ వారం అధికారులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో జరుగు ఈ దృశ్య శ్రావణ కార్యక్రమంలో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలపై యాజమాన్య పద్దతులపై శిక్షణ, అవగాహన కల్పించారు. ప్రస్తుతం సాగు అవుతున్న యాసంగి వరి పంటలపై సమగ్ర సస్యరక్షణ, పంట కోత తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయంలో డ్రోన్ యంత్ర పరికరాల వినియోగం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం గోవర్ధన్, శాస్త్రవేత్త ఎస్ రామ్‌గోపాలవర్మ, ఎడిఎ అప్జల్‌భేగం, వ్యవసాయ అధికారులు, ఎడిఎలు, దమ్మపేట ఎంపిపి సోయం ప్రసాద్, ఆదర్శ రైతులు కాసాని నాగప్రసాద్, బుద్దే కోటేశ్వరరావు, చిన్నంశెట్టి యుగంధర్, ఆళ్ళ వెంకటేశ్వరావు, పోతురాజు, వెంకటేశ్వరావు, అచ్యుతరావు, గోపి, రమేష్, భాష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే జారె భరోసా



*దమ్మపేట, మార్చి 26 ప్రభాతవార్త:*
ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి లేని నిరుపేద కుటుంబానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అండగా నిలిచి భరోసా కల్పించారు. దమ్మపేట మండల పరిధిలోని మల్లారం కాలనీ డబుల్ బెడ్ రూమ్ గృహాల పక్కన గల ప్రభుత్వ స్థలంలో చిన్న పూరి గుడిసె వేసుకొని నివశిస్తున్న దాగం రామాచారి-మహాలక్ష్మి దంపతులు తమ ముగ్గురు సంతానంతో నివశిస్తున్నారు. అయితే వారి ఆర్థిక పరిస్థితి, మహాలక్ష్మి మానసిక పరిస్థితి, ఆరోగ్యం సరిగా లేక పోవడంతో పిల్లలపైనే వీరి కుటుంబం ఆధారపడుతుందని తెలిసిని ఎమ్మెల్యే మంగళవారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబ స్థితి గతులు తెలుసుకున్నారు. రామాచారి కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, మహాలక్ష్మికి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తానని పిల్లలు చదువుకోవడానికి తగు ఏర్పాట్లు చేస్తానని అంతే కాకుండా వీరికి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం దుర్గా పల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24 గంటలు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డబ్బులు ఉన్నా లేకున్నా పేద ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి, ప్రభుత్వం పరంగా దాడులు లేకుండా నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, జిల్లా ఈసీ మెంబర్ రాజ్‌కుమార్, జిల్లా సభ్యులు పెంటయ్య, ఉపాధ్యక్షుడు బాలయ్య, కృష్ణ, సంతోష్, కృష్ణ, నరేష్, నాగేష్, షరీఫ్, సత్యం, లక్ష్మణ్, బాలచంద్రం దుర్గయ్య, ఎల్లేష్, గంగరాజు, రవిశేఖర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
మోటకొండూరు మండల పరిధిలోని వర్టూర్ గ్రామంలో అనారోగ్యంతో టెంట్ హైస్ ఓనర్ ఆడెపు అంజయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కమిటీ తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## అటవీ మార్గంలో నీటి కుండీల ఏర్పాటు



*దమ్మపేట, మార్చి 26 ప్రభాతవార్త:*
దమ్మపేట మండల విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో అటవీమార్గంలో కోతులకు ఉపయోగ పడేలా నీటి కుండీలను మంగళవారం ఏర్పాటు చేశారు. మండలంలోని ఆర్లపెంట నుండి జగన్నాధపురం గల అటవీ మార్గంలో వందలాది కోతులు ఉంటాయి. వేసవి నేపధ్యంలో వాటికి ఉపయోగ పడే విధంగా విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు కణసాని బాలాజీ ఆధ్వర్యంలో అటవీ ప్రాంతంలో నీటి కుండీలతో పాటు అరటిపళ్ళు, టమాటాలు, మొక్కజొన్న పొట్టలు ఏర్పాటు చేశారు. నీటి కుండీల్లో నీటిని నింపారు. అనంతరం కణసాని మాట్లాడుతూ మూగజీవాల పట్ల ప్రేమ, దయ ఉండాలని, ప్రతీ ఒక్కరూ తమవంతు సాయంగా ఈ ఎండాకాలం ఆహారం, నీటి వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారా నాగేశ్వరరావు, కొనకళ్ళ పుల్లారావు, మణికాల సుబ్బారావు, వెలుగోటి మహేష్, మట్ట శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్, పృధ్విరాజ్, రతికంటి పుండరీకాక్ష, మాటూరు అచ్యుతరావు, తునికిపాటి సత్యనారాయణ, మణికంఠ చారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభివృద్ధి పనుల పరిశీలన

*దమ్మపేట, మార్చి 26 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వినతులు స్వీకరించారు. ప్రతీరోజు ప్రజాపాలనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుంచి అభివృద్ధి, వ్యక్తిగత సమస్యల మీద దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచనలు చేశారు. అనంతరం గండుగులపల్లిలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జారె పరిశీలించి నిర్వాహకులు తగు సూచనలు చేశారు. మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టసి బస్టాండ్ ఆవరణ గతంలో అద్వానంగా ఉండేది. జారె ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బస్టాండ్ అభివృద్ధి మీద దృష్టి సారించి చొరవ తీసుకొని ఇటీవల శుభ్రం చేశారు. ఈ క్రమంలో మంగళవారం బస్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించి త్వరలోనే దమ్మపేట బస్టాండ్‌కు ఆర్‌టిసి బస్సులు వచ్చేలా కృషిచేస్తానని దమ్మపేట ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం సేవలు మరువలేనివి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
మోటకొండూర్ ధర్మభిక్షం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని, గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ కొనియాడారు. మండల కేంద్రంలో గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో రెడ్డి గట్టు శేషయ్య నగరిలో మంగళవారం బొమ్మగాని ధర్మపక్షం 13వ వర్ధంతిని సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తాటి ఈత వన పెంపకానికి 5 ఎకరాల జీవోలు సాధించి గీతా కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం నాయకులు గడ్డం అంజయ్య గౌడ్, గధగాని మాణిక్యం, లోడ యాదగిరి, తండా రాములు, బొలగాని లక్ష్మీనారాయణ, గాజుల స్వామి, గాదగాని నర్సింలు, వంగల స్వామి, గాజుల వెంకటేష్, తండా మల్లేష్, వంగాల మల్లేష్, గడ్డం రమేష్,




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## బస్‌స్టాండ్ సందర్శించిన ఎమ్మెల్యే జారె





*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,26,*
దమ్మపేట బస్‌స్టాండ్ కు బస్‌లు వచ్చేవిదంగా అదికారులతో మాట్లాడనని అశ్వరావు పేట ఎమ్మెల్యే జారే ఆదినాయణ తెలిపారు. మంగళవారం సాయంత్రం దమ్మపేట బస్‌స్టాండ్ ని సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట బస్‌స్టాండ్ ప్రహరి పూర్తి చేశారని బస్‌సాండ్ కు రంగులు, బాత్‌రూమ్‌లు రిపేరు చేసి నిత్యం దమ్మపేటకు బస్‌లు వచ్చేవిదంగా అదికారులతో మాట్లాడినట్టు తెలిపారు. ఇక నుండి అన్ని బస్‌లు దమ్మపేటకు వస్తాయన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండ దమ్మపేటలో కూరగాయల మార్కెట్ ఒకే చోట ఉండేవిదంగా ఏర్పాటు చేస్తానన్నారు. బస్‌స్టాండ్ మొత్తం తిరిగిచూశారు. అనంతరం సినియర్ నాయకులు పానుగంటి సత్యంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కె.వి.సత్యనారయణ, చినశెట్టి యుగందర్, పగడల రాంబాబు, కక్కిరాల రమేష్, గోపి శాస్త్రి, పెదబాబు, గట్ల సర్వేశ్వరావు, కృష్ణ, రోయల కుమార్, పాల్గోన్నారు.

## మతోన్మాద దాడులకు పిఓడబ్ల్యూ ఖండన



*అశ్వారావుపేట రూరల్, మార్చి 26 ప్రభాతవార్త:*
దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద దాడులను ప్రగతి శీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఐఎంఎల్ ప్రజాపందా కార్యాలయంలో డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా మోడీ మతోన్మాద ఫాసిస్ట్ విదానాలకు వ్యతిరేకంగా మార్చి 1 నుండి 30వ తేదీ వరకూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నటు ్ల తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలను, ప్రభుత్వాలు జోక్యం చేసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. మతం పేరుతో దేశాన్ని సర్వనాశనం చేసే బిజెపిని, దాన్ని బలపర్చే అన్ని పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూప సరోజిని, కంగాల భూలక్ష్మి, గోకినేపల్లి గంగ, కె లక్ష్మి, కె పద్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని హుండీ ఆదాయం రూ.2,85,02,418

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి హుండీ ఆదాయం మంగళవారం కొండకింద గల సత్యనారాయణ స్వామి వ్రతం మండపంలో ఆలయ అధికారులు లెక్కించారు. 35 రోజులు హుండి ఆదాయం రూ.2,85,02,418 వచ్చినట్లుగా తెలిపారు. వీటిలో 425 గ్రాములు బంగారం, 5.960 కేజీల వెండి వచ్చినట్లుగా తెలిపారు. 2,697 అమెరికా డాలర్లు, 85 ఆస్ట్రేలియా డాలర్లు, 30 ఇంగ్లాండ్ పౌండ్స్, 20 యూఏఈ దిరమ్స్, 120 యూరోప్ యూరోలు, 24 మలేసియా రింగిట్స్, 10 నేపాల్ రుపిస్, 35 కెనడా డాలర్లు, 5 భూటన్, 1000 ఉబ్జేకిస్తాన్ సొమ్, 5 జార్జియా, 2 కతర్ రియల్‌లు, 27 సౌదీ అరేబియన్ రియల్‌లు, 100 ఒమన్ బైసాలు సమకూరినట్లు వెల్లడించారు.

# ఈజీఎస్ పనులపై ఇన్నర్‌ఫోరంలో సామాజిక తనిఖీ

### పలు పనుల కొలతలలో తేడాలు...

### సక్రమంగా లేని రిజిస్టర్ల నిర్వహణ

కారేపల్లి, మార్చి 26, ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి కారేపల్లిలో మంగళవారం 15వ సామాజిక తనిఖీ ఎంపీ వో సర్వాస్ కైసర్ అధ్యక్షతన ప్రారంభమైంది. 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు 4కోట్ల 82లక్షల 49వేల సంబంధించి సామాజిక తనిఖీ బృందం జరిగిన పనుల వివరాలపై నివేదిక రూపొందించారు. ఇందులో వేతనాల కింద 4కోట్ల 43లక్షల 39వేల 541 మెటీరియల్ కింద రూ. 39లక్షల 10వేల 156లు ఖర్చు చేశారు. 4 దీనిలో భాగంగా మంగళవారం సీతారాంపురం, చిన్నిమడంపల్లి, ఉసిరికాయలపల్లి, గంగారంతండా, గుట్ట కింద పంపు పోలంపల్ల, కొత్త కమలాపురం, పాత కమలాపురం, దుబ్బతండా, వెంకటయ్యతండా,



కొత్తతండా, గేట్ కారేపల్లి, రేగులగూడెం, భాగ్యనగర్‌తండా, ఆపాయిగూడెం, కారేపల్లి పంచాయితీలకు సంబందించి నివేదికలను సమర్పించారు. సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధి పనులలో ఎన్నో అవకతవకలు బయటకొస్తున్నాయి. నిర్వహణ లోపాలను ప్రధానంగా గుర్తించారు. పనుల పర్యవేక్షణ నిర్వహణ రిజిస్టర్లు సక్రమంగా రాయకపోవడానికి సామాజిక బృందం గుర్తించారు. పనులు జరిగిన ప్రాంతాల్లో 3రకాల ఫోటోలు తీయాలని ఆదేశించిన సక్రమంగా సంబంధిత బాధ్యులు పాటించడం లేదనేది పంచాయితీల నివేదికలలో స్పష్టమౌతుంది. అదే విధంగా పలు గ్రామాల్లో జరిగిన పనులలో



కొలతలు, తేడాలలో గుర్తింపుతో పాటు ఈజీఎస్ పనులకు సంబంధించి ఉపాధి హామీ కూలీల మస్టర్ల నిర్వహణ సరిగా లేనట్లు కనుగొన్నారు. కొన్ని పంచాయితీలలో నిర్వహించాల్సిన నిర్వహణ తీరు సరిగా లేనట్లు గమనించారు. 18పంచాయితీలకు సంబంధించి పనుల నివేదికను అందజేశారు. ప్రధానంగా ఆయా పంచాయితీలలో సంబంధిత కార్యదర్శులు తమ రికార్డులను సక్రమంగా రాయకపోవడంతో పాటు పరిశీలనకు వచ్చిన సామాజిక బృందం సభ్యులకు, కార్యదర్శులు రికార్డులు అందజేయనట్లుగా గుర్తించారు. పంచాయితీలకు సంబందించి అధికారుల పర్యవేక్షణలో నివేదికలను పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామ పంచాయితీలో జరిగిన పనులను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.... ప్రధానంగా వర్క్ ఫైల్స్ నిర్వహించడం లేదని 3దశల ఫోటోలు తీయడం లేదని గుర్తించారు. 10పనులకు సంబంధించి చేసిన పనుల వివరాలు తెలిపే నేమ్ బోర్డులు 5గంటలకు పెట్టదాన్ని పనికి బృందం గుర్తించారు. ఇకపోతే ప్రధానంగా హరితహారం కింద 2220 మొక్కలు నాటితే పూర్తిగా చనిపోయాయని గుర్తించారు. అదే విధంగా పంచాయితీలలో ప్రకృతివనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలకు సంబంధించి మొక్కలు చనిపోయిన విషయాన్ని గుర్తించిన తనిఖీ బృందం నివేదికకు అనుగుణంగా నూతన మొక్కలు నాటాలని తన డీఆర్డీఏ ఏడి శిరీష ఆదేశించారు. ప్రస్తుతం జరిగిన 10పంచాయితీ సామాజిక తనిఖీలు ఫైన్లతో పాటు రికవరీలను ఆదేశించారు. అనంతరం డిఆర్డీఏ ఏపీడి శిరీష మాట్లాడుతూ... 41గ్రామ



పంచాయితీలలో 18పంచాయితీలకు సంబందించి నివేదికలు అందాయని, మిగతా పంచాయితీలు బుధవారం పూర్తి అయిన తర్వాత పూర్తి సమాచారం అందిస్తామని విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి శాస్త్రీ, సురేందర్, ఏపీవో అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంపునకు ఎన్నికలసంఘం చర్యలు

### -కొనసాగుతున్న స్వీప్ కార్యక్రమాలు

### -కీలకం కానున్న యూత్ ఓట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట :

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల యంత్రాంగం ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. ఒక్కటొక్కటికి ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల యంత్రాంగం ఈ సారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టింది. శాసనసభ ఎన్నికల కంటే మెరుగ్గా పోలింగ్ శాతం నమోదు అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్‌లు, ఎన్నికల సిబ్బంది ఫోకస్ పెట్టింది. ఈ మేరకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించి కార్యచరణ ప్రణాళికను రూపొందించింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు మొత్తంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించారు. నియోజకవర్గాల వారీగా వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు సైతం చేపడుతున్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కు కలిగిన వారంతా ఓటు వేసేలా, ఓటు ప్రాధాన్యతను ఓటర్లకు వివరించి ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా అధికారులు స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై దృష్టి సారించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆలేరు, భువనగిరి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు నియోజకవర్గాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్నాయి. శాసనసభ ఎన్నికల్లో అధికంగా మునుగోడు నియోజకవర్గంలో 91.89 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. అతి తక్కువగా నల్గొండ నియోజకవర్గంలో 81.60 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు మాత్రమే ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అతి తక్కువగా ఓటింగ్ నమోదైన నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కరపత్రాలు, గోడపత్రికలను ఆయా జిల్లా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. గ్రామాలు, పట్టణాల్లో సైతం వీటిని ఆవిష్కరించి ఓటింగ్ శాతాన్ని పెంచనున్నారు. ఇదిలా ఉండగా ... లోక్‌సభ ఎన్నికల్లో యూత్ ఓట్లు కీలకం కానున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా ఓటర్ల నమోదుకు ధరఖాస్తుకు గడువును పెంచడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఓటర్లు పెరగనున్నారు. 2024, ఏప్రిల్ 01 నాటికి 18 ఏండ్లు నిండిన వారందరికి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. ఏప్రిల్ 15 వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ప్రకటించడంతో యూత్ ఓటర్లు పెరిగే అవకాశం ఉంది. సూర్యాపేట జిల్లాలో ఓటర్ల తుదిజాబితా ప్రకారం 9,96,640 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరిలో 18 నుంచి 39 ఏండ్ల వయస్సు ఉన్న 4,97,530 మంది ఉండగా మొత్తం ఓటర్లలో 49.92 శాతం యువ ఓటర్లే ఉన్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు యూత్ ఓట్లపైనే ఆధారపడి ఉంది. అభ్యర్థుల గెలుపు ఓటములను యూత్ ఓట్లు నిర్ణయించనున్నాయి. ఈ క్రమంలో ఆ ఎన్నికల్లో పోటీ చేసే ఆయా పార్టీల అభ్యర్థులు యూత్‌ను ఆకర్షించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారు. యూత్‌ను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటర్ల నమోదు చేసుకునేందుకు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండడంతో గ్రామాల్లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్‌ను చైతన్యపరుస్తున్నారు. ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. మరో వైపు బీఎల్‌వోలు కూడా యూత్‌కు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా పీవో, ఏపీవోలకు మొదటి ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశారు. వారికి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ ఇవ్వనున్నారు. సూర్యాపేట జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 5,664 మంది సిబ్బందిని నియమించారు. ర్యాండమైజేషన్ మొదటి సారి పూర్తి అయ్యింది. మరో రెండు దఫాలు ర్యాండమైజేషన్ చేపట్టనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఎన్నికల సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు సమాయత్తం చేస్తున్నారు మరోవైపు పోలీసులు, ఎన్నికల అధికారులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. అంతర్జాతీయ చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామానే....

కారేపల్లి,మార్చి 26, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ జిల్లా నేత బత్తుల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పోటీలో ఉంటారని, ఏలాంటి అపోహాలను కార్యకర్తలు, నాయకులు నమ్మవద్దని జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... గతంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్న నామ నాగేశ్వరరావు మరోసారి బీఆర్ఎస్ పార్టీ తరుపునుండి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అనేక మంది నామా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని పార్టీ మారుతున్నారనేది అవాస్తవమని కేసీఆర్ నామాను ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. ఈసారి మరింత భారీ మెజార్టీతో ఆయన గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన సీఐ తిరుపతిరెడ్డి



కారేపల్లి, మార్చి 26, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో మంగళవారం కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి పలు వాహనాలను విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారిలో గల కారేపల్ల క్రాస్ రోడ్డులో కారేపల్లి, కామేపల్లి మండలాలకు సంబందించి పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. అనంతరం సిఐ తిరుపతిరెడ్డితో పాటు తనిఖీ స్పెషల్ స్క్వాడ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 50వేల కంటే అధికంగా నగదు తీసుకువెళ్ళితే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సీఐ తిరుపతిరెడ్డి, ఫ్లయింగ్ స్పాట్ అధికారులు హెచ్చరించారు.

# పూర్తి అయిన మొదటి ర్యాండమైజేషన్

## -కలెక్టర్ వెంకటరావు

ప్రభాతవార్త, సూర్యాపేట :

జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పీవో, ఏపీవోల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం కలో జరిగిన పీఏపీవోల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పీవో, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 5,664 మంది సిబ్బందిని ఎంపిక చేశామన్నారు, ర్యాండమైజేషన్‌ను మరో రెండు దఫాలుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమంలో పీవో, ఏపీవోలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, సీఈవో అప్పారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏవో సుదర్శన్‌రెడ్డి, నరేందర్, గఫార్, పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# మామిడి రైతుల ఆశలు నెరవేరేనా .....!

## -ఆలస్యంగా వచ్చిన మామిడి పూత -ఈసారి 60 శాతం మామిడికాపు మార్కెట్‌లో టన్ను రూ. 60 వేల నుండి రూ. 70 వేలు డిమాండ్

*సత్తుపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:* తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన నోరూరించే ఆవకాయ పచ్చడి, మామిడి పండ్లు . ఈ ఏడాది తోటలకు వాతావరణ పరిస్థితితులు అనుకూలించకపోయేసరికి మామిడి ఊరగాయ, పండ్లు అందని ద్రాక్షగానే ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో పండే వివిధ రకాల మామిడి కాయలకు మంచి డిమాండ్ ఉంది. ఇక్కడ పండిన బంగినపల్లి, తోతాపురి, పెద్ద రసాలు, చిన్న రసాలు, కలెక్టర్ తదితర కాయలు బాంబె , మద్రాస్, పూనె, కలకత్తా, హైదరాబాదు వంటి మహా నగరకాలకు ఎగుమతులు చేస్తారు. ఈ నియోజకవర్గంలో గడిచిన రెండు దశాబ్దాల క్రితం దాదాపు 60 వేల ఎకరాల విస్తీర్ణంలో పండించిన మామిడి కాయలు ఇవి క్రమేపీ నేడు 18,500 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే రైతులు పండిస్తున్నారు. ఇవి కేవలం ఏడాదికి ఒకసారి మాత్రమే వచ్చే పంట. గాలి దుమ్ములు, అకాల వర్షాలు, దీనికి వాతావరణ పరిస్థితులు అన్ని అనుకూలించినట్లయితే రైతుకు ఆ కాయలపై పెట్టిన పెట్టుబడి వస్తుంది. ఇన్ని ఒడిదుడుకులతో కూడిన ఈ పంటపై రైతులు ఆసక్తి లేకుండా ఉండటం, దీనికి తోడు ప్రభుత్వం ఫామాయిల్ తోటలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించడంతో క్రమేపీ ఈ తోటలను రైతులు నరికించి అట్టి తోటకు బదులుగా ఫామాయిల్ పంటను సాగు చేస్తున్నారు. ఉన్న అతి తకువ్క తోటల మీద రైతులు శ్రద్ద చూపక పోవడంతో మామిడి కాపు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది మామిడి పూత కూడా అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా రావడంతో డిసెబర్ నెలలో రావాల్సిన పూత జనవరి నెలలో రావడంతో 60 శాతం మాత్రమే



కాపు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

**నల్లతామర పూల తెగులు : -**

ఈ ఏడాది మామిడి తోటలకు వాతావరణ పరిస్థితులు అనుకూలించక మిర్చి తోటలకు సోకిన నల్ల తామర పురుగు తెగులు మామిడి తోటలకు సోకడంతో పూసిన పూత విపరీతంగా రాలిపోవడం జరిగింది. అసలే పూత ఆలస్యంగా రావడం, దీనికి తోడు తెగుళ్ల రావడంతో కాపుకు వచ్చిన 60 శాతం కాయలు సైతం

చివరి దాకా ఉంటాయో లేదోనని మామిడి తోటలపై రైతులు పెట్టుకున్న ఆశలు ఆడియాశలు కానున్నాయి. గతంలో మర్చి తోటలతో పాటు వివిధ రకాల పంటలకు ఈ నల్ల తామర పురుగు తెగులు సోకేది. ఇప్పుడు మామిడి పూత దశలో ఉన్న పంటకు ఈ తెగులు సోకడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. మామిడి తోటలపై సకాలంలో యాజమాన్య పద్దతులు పాటించకపోవడం, దీనికి తోడు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఈ పంట ఆశించనంత దిగుబడి వచ్చేలా కనిపించడం లేదని మామిడి రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**టన్ను రూ. 60 వేల నుండి రూ. 70 వేలు డిమాండ్ : -**

ఈ ఏడాది మామిడి కాపు తక్కువ ఉండటంతో మామిడి కాయలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

బంగినపల్లి మామిడి టన్ను ధర రూ. 60 వేల నుండి రూ. 70 వేల వరకు పలుకుతుందని సత్తుపల్లి నియోజకవర్గ ఉధ్యానవన శాఖ అధికారి ఆకుల వేణు పేర్కొంటున్నారు. గతంతో పోలిస్తే సత్తుపల్లి నియోజకవర్గంలో మామిడి తోటల సాగు చాలా వరకు తగ్గి పోవడం, చెట్ల వయస్సు పెరిగిపోవడం దీనికి తోడు ఫామాయిల్ పంటలపై రైతులు ఎక్కువ శ్రద్ద చూపడం వల్ల ఈ మామిడి తోటల విస్తీర్ణం క్రమేపి తగ్గిన్నట్లు ఆకుల వేణు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 18,500 ఎకారల విస్తీర్ణంలో తోటలున్నాయి. వేంసూరు మండలంలో 4 వేల ఎకరాలు, పెనుబల్లి మండలంలో 8 వేల ఎకరాలు, కల్లూరు మండలంలో 2,400 ఎకరాలు, తల్లాడ మండలంలో 2,000 ఎకరాలు, సత్తుపల్లి మండలంలో 2,100 ఎకరాలలో మామిడి తోటలు సాగు చేస్తున్నారని ఉధ్యానవన శాఖ అధికారి వేణు పేర్కొన్నారు. మామిడి తోటలకు సోకిన నల్ల తామర పురుగు నివారణకు రైతులు సకాలంలో యాజమాన్య పద్దతులు పాటించాలని శాఖా పరంగా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు వేణు ప్రభాత వార్తతో అన్నారు. పూసిన 60 శాతం కాపు కాసి చివరి దాక ఏ విధమైన గాలిదుమ్ములు తగలకుండా ప్రకృతి సహకరిస్తే తోటలకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతుల సొమ్మయినా వుస్తుందని రైతులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

## కౌన్సిలర్‌పై దాడి -ఐదుగురిపై కేసు

*సత్తుపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:* పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న సత్తుపల్లి 8వ వార్డు కౌన్సిలర్ షేక్. చాంద్‌పాషాని దారిలో అడ్డగించి అతనిపై దాడి చేసిన సంఘటన సత్తుపల్లిలో సోమవారం రాత్రి జరిగింది. సత్తుపల్లి సిఐ టి. కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... 8వ వార్డు కౌన్సిలర్ షేక్.చాంద్‌పాషా తాను ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న మెకానిక్ షెడ్‌లో పని ముగించుకొని ఎన్టీఆర్ నగర్‌లోని తన ఇంటికి వస్తుండగా, అదే ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వ్యక్తులు అడ్డగించి అతనిపై దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనలో ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కిరణ్ తెలిపారు. కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషాపై జరిగిన దాడి సమాచారాన్ని తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ మరియు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్. రఫి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవణ్‌లు హాస్పిటల్‌లో చికిత్స పొందుతన్న పాషాను పరామర్శించారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు



తీసుకోవాలని వారు డిమాడ్ చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మట్టా దయానంద్

*తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త* మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. షేక్ సిలార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా దయానంద్ భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, గుర్రం శ్రీనివాసరావు, కటికి కిరణ్, గోపాలరావు, తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## వాహనాల తనిఖీ

***నడిగూడెం, మార్చి26, ప్రభాతవార్త*** : లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మండలంలో ఒకవైపు పోలీసులు, మరోవైపు ఎన్నికల యంత్రాంగం వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఖమ్మం జిల్లా సరిహద్దు కావడంతో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు వేగవంతం చేశారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో పోలీసులు ఎన్నికల యంత్రాంగం వచ్చి వెళ్ళే వాహనాలను ఆపుతూ తనిఖీలు చేస్తున్నారు.

## లక్ష్మయ్య మృతిపట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

*తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభిమాని దాసరి లక్ష్మయ్య (82) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్, ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు తదితరులు లక్ష్మయ్య పార్ధీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుమారులు దాసరి హనుమంతరావు, దాసరి వీరయ్యలకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు.

## కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన దయానంద్



*తల్లాడ, మార్చి 26, ప్రభాతవార్త* ఇటీవల మృతిచెందిన తల్లాడకు చెందిన సీనియర్ నాయకులు ముక్క బసవయ్య సోదరుడు ముక్క కృష్ణయ్య కుటుంబాన్ని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి జన్మదినం

*కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త* మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయం నందు కె. రాధాకృష్ణన్ నాయర్ గురుస్వామి వారి ఆశీస్సులతో.. ఈ నెల 27వ తేది బుధవారం ఉదయం గం. 8.00లకు శ్రీ హరిహరసుత అయ్యప్పస్మామి జన్మదినం , అభిషేక కార్యక్రమంతో పాటు గం. 11.30లకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి వారి భక్త బృందం తెలిపింది. అన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు 9959248238, 9030929474, 9849900782 నంబర్లను సంప్రదించాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

## డబుల్ బెడ్రూం ఇళ్ళను పరిశీలించిన ఆర్డీఓ

*కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త*



కల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళకు మంచినీరు పైప్‌లైన్, లీకేజి, మంచినీటి నిల్వ, పైప్‌లైన్ లీకేజీలు, కరెంట్ వైరింగ్ అస్తవ్యస్తంగా ఉండటం, పనులలో నాణ్యత లోపించడం, సక్రమంగా పనులు చేయకపోవడంపై డబుల్ బెడ్రూం ఇళ్ళ వాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశాల మేరకు ఆర్డిఓ శ్రీనివాస్, తహశీల్దార్ పులి సాంబశివుడు డబుల్ బెడ్రూం ఇళ్ళను మంగళవారం పరిశీలించారు. అనంతరం డబుల్ బెడ్రూం ఇళ్ళ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం ఇళ్ళ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 'మతిస్థిమితలేని' వ్యక్తిని అక్కున చేర్చుకున్న 'అన్నం సేవా ట్రస్టు'

**నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు, ఎవ్వరితోను మాట్లాడడు, మౌనంగా కన్పిస్తాడు, తనలో తనే గొణుక్కుంటాడు, శరీరం పైన చాలీచాలని, చిరిగిన బట్టలు, మాసిపోయిన గడ్డంతో మతిస్థిమితం లేని 45 ఏళ్ళ ఒక వ్యక్తి పరిస్థితి ఇది. మతిస్థిమితంలేని, మానసిక పరిస్థితి బాగాలేని సదరు వ్యక్తి గత నెలరోజులుగా నేలకొండపల్లి గ్రామంలో సంచరిస్తున్నాడు. చూపరులకు భయం కలిగి విధంగా ఉన్న ఆవ్యక్తి ప్రతి రోజు గ్రామంలోని



రొడ్డు ప్రక్కన ఉండే ఇడ్లీ బండ్లు, బజ్జీల బండ్ల వద్ద తిని పారేసిన కాగితాలు, ఆకులలో మిగిలిన ఇడ్లీ, బజ్జీల ముక్కలు, చెట్నీలను తింటూ కాలం వెళ్ళ బుచు ్రతున్నాడు. కాళ్ళకు చెప్పులు లేకుండా వంటిమీద సరియైన వస్త్రాలు లేకుండా గ్రామంలోని రోడ్ల ప్రక్కన తిరుగుతున్నాడు. ఎవ్వరికి ఏహని చేయడు. జాలిపడి ఎవ్వరేమైనా తింటానికి గాని, వేసుకోవడానికి వస్త్రాలను గానీ ఇచ్చినా తీసుకోడు. కోపంగా చూస్తు వెళ్ళిపోతాడు. రాత్రి వేళ్ళల్లో గ్రామ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్



కళాశాలల వద్ద గల నేషనల్ హైవే బైపాస్ రోడ్డు వంతెన క్రింద గల రాతి బండల పైన పడుకుని నిద్రిస్తున్నాడు. మానసిక పరిస్థితి ఏమాత్రం బాగాలేని సదరు వ్యక్తి దయనీయ పరిస్థితి మానవత్వం ఉన్న వారెవ్వరివ్వరైనా జాలిపడక తప్పదు. సదరు వ్యక్తి దయనీయ పరిస్థితి చూచి చలించిన స్థానిక సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు ఖమ్మం నగరం లోని 'అన్నం సేవా ట్రస్ట్' నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు కు

ఫోన్ చేసి సమాచారం అందచేసారు. దీంతో అన్నం శ్రీనివాసరావు తమ సిబ్బందితో ట్రస్టుకు చెందిన వాహనంలో మంగళవారం నేలకొండపల్లి గ్రామంకు వచ్చి స్థానిక పోలీసులు, మీడియా, గ్రామస్తుల సమక్షంలో ఆమతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా ట్రస్టుకు తరలించారు. ఈ విషయమై అన్నం సేవా ట్రస్టు నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేలకొండపల్లి గ్రామంలో మతిస్థిమితం లేని వ్యక్తి ఉన్నాడని గ్రామంకు చెందిన సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు ఫోన్ చేసి తమ టస్టుకు సమాచారం అందచేసారని చెప్పారు. దీంతో ఇక్కడికి వచ్చి చూసిన తర్వాత ఆమతిస్థిమితం లేని వ్యక్తి పరిస్థితి అతి దయనీయంగా ఉందని చెప్పారు.

మతిస్థిమితంలేని సదరు వ్యక్తిది ఏజిల్లా, ఏమండలం, ఏగ్రామమెూ తెలియదు కానీ తెలుగులో అస్పస్టంగా కొద్దికొద్ది గానే చెబుతున్నాడని, ఏది పూర్తిగా చెప్పడం లేదని, కానీ అతను మాత్రం తెలుగు తెలిసిన వ్యక్తి అని ఆయన చెప్పారు. మతిస్థిమితం లేని సదరు వ్యక్తిని తమతో పాటు అన్నం సేవా ట్రస్టుకు తీసుకు వెళ్ళి మెరుగైన వైద్యం అందచేసి మంచి ఆహారం పెట్టి ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్దుతామని



ఆయన చెప్పారు. ఆమతిస్థిమితం లేని వ్యక్తిని పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా తీర్చిదిద్దిన తర్వాత అతను, ఎక్కడివారో తెలుసుకుని అతనికి సంభందించిన బంధువులకు సమాచరం ఇచ్చి, ఇదే నేలకొండపల్లి గ్రామంలో మీడియా సమక్షంలో అప్పగిస్తామని ఆయన చెప్పారు. 'మానవ సేవే మాధవ సేవ'గా ప్రతి ఒక్కరు భావించి ఎక్కడైనా మతిస్థిమితం లేని వారు కనిపిస్తే 'అన్నం సేవా ట్రస్టు'కు సమాచరం అందచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎస్సై కోడెత్రాచు, పోలీసు కానిస్టేబుల్ చరణ్‌సింగ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దస్మా మృతి తీరనిలోటు: గింజల


**కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** కామేపల్లి పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండా గ్రామానికి చెందిన అజ్మీర దస్మా దశదినకర్మలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం పాల్గొని దస్మా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరచిమనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, అజ్మీర రాందాసు నాయక్, టీడీపీ



మండల అధ్యక్షులు అజ్మీర హరినాయక్, నాయకులు అజ్మీర పాపియా, శివ, మాలోతు బావుసింగ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కొర్ర రాములు, భూక్యా సీతారాములు, అజ్మీర లక్ష్మణ్‌నాయక్, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

## నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండలు

**కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతూ..., నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. మార్చి నెలలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో జనాలు ఇల్లు దాటి కాలు బయట పెట్టేందుకు జంకుతున్నారు. ఖమ్మం జిల్లాలో మంగళవారం గరిష్టంగా 38డిగ్రీ సెల్సియస్ ఉష్ణోత నమోదైంది. దీంతో గాలిలో తేమ శాతం గణనీయంగా పడిపోయి ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఎండ తీవ్రత మునుమ్ముందు ఇంకాస్త పెరిగే అవకాశం ఉంది.




## సేంద్రియ విధానాలపై క్షేత్ర పర్యటన

**నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం, నడిగూడెం గ్రామాలలో సమీకృత సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ సమేతి వ్యవసాయ శాఖ ఆర్థిక సహాయంతో కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ వ్యవసాయంపై ఏడు రోజుల పాటు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు కిరణ్ తెలిపారు. 1.5 ఎకరంలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ ఉద్యాన పంటలు, గొర్రెలు, గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచవచ్చునని అన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి సలహాలు, సూచనలు ఇచ్చారు. జీవామృతం, గణజీవామృతం, వేస్టు డికంపోజర్, వర్మికంపోస్టు తయారు చేసుకుని వాడడంతో పెట్టుబడులు తగ్గించుకుని



భూసారం పెంచుకోవచ్చునని అన్నారు. సేంద్రియ పద్ధతులతో వివిద రకాల కషాయాలతో పలు రకాల చీడపీడలను నివారించవచ్చునని అన్నారు. క్షేత్రంలో చేసే సేంద్రియ పద్ధతులను అభ్యుదయ సేంద్రియ రైతు శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రామారావు, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నాయకన్‌గూడెంకు తరలి వెళ్తున్న బిజేపి శ్రేణులు



**నేలకొండపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ స్ధానంకు బిజేపి అభ్యర్ధిగా పోటి చేయనున్న తాండ్ర వినోదరావు హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాలోకి వస్తున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు మంగళవారం నేలకొండపల్లి నుంచి మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో బిజేపి శ్రేణులు పెద్దఎత్తున కూసుమంచి మండలం లోని నాయకన్‌గూడెంకు వాహనాలలో తరలి వెళ్ళారు. బిజేపి జిందాబాద్, ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వం వర్ధిల్లాలని అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, జిల్లా నాయకుడు కోటి హనుమంతరావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు పిట్టల సూరిబాబు, నున్నా వెంకటేశ్వర్లు, కందబోయిన వెంకటరమణ, బొమ్మ వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, అల్లి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు



**కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణలో ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో మంగళవారం లెక్కించారు. హుండీలను లెక్కించగా రూ.34,655లు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, సిబ్బంది, భక్తులు రామిరెడ్డి జగదీశ్‌రెడ్డి, గింజల నర్సింహారెడ్డి, తోటకూరి శ్రీనివాసరావు, ఈ. శ్రీనివాసరావు, ఎం.బావ్‌సింగ్, జి.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీ చేయని రెండవ విడత గొర్రెలు

**నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం రెండవ విడత గొర్రెలను పంపిణీ చేయకపోవడం అన్యాయమని, ఏండ్ల తరబడి గొర్రెల కాపరులు ఎదురుచూస్తున్నారని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ అన్నారు. రైతుల వాటాలో భాగంగా బ్యాంకుల్లో పైకాన్ని డిపాజిట్ చేసి సంవత్సరాలు గడుస్తుందని అన్నారు. శాసనసభ ఎన్నికల ముందు రెండవ విడత గొర్రెలు పంపిణీ చేస్తామని, అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చి మొండిచెయ్యి చూపిందన్నారు. గొర్రెల పంపిణీలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గొర్రెల కాపరులు మాత్రం గొర్రెల పంపిణీకి ఎదురుచూడక తప్పడం లేదు. తమ వాటా కింద చెల్లించిన పైకం బ్యాంకు డిపాజిట్లోనే ఉందని గొర్రెల కాపరులు పేర్కొంటున్నారు.

# మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 26 - ప్రభాతవార్త: జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. మంగళవారం ఐడీవోసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసీ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక అల మాట్లాడుతూ... జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారికి పంపించడం జరిగిందని, మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1401 ప్రిసైడింగ్ అధికారులు, 1401 మందిసహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2827 మంది ఓపీవోలను కేటాయించడం జరుగుతుం దన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అధనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ దారా ప్రసాద్, రంగా ప్రసాద్, సుశీల్‌కుమార్, సాయికృష్ణ, నవీన్ పాల్గొన్నారు.



## టెన్త్ పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం,మార్చి26, ప్రభాతవార్త:- పదోతరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మంగళ వారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కాబజార్, ప్రభుత్వఉన్నతపాఠశాల, ఇందిరా నగర్‌లలో ఏర్పాటు చేసిన పదోతరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. మొబైల్‌ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతో పాటు సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రహరీ గోడ చుట్టూ భద్రతా సిబ్బంది పహారా కాయాలని, అప్రమత్తంగా వుంటూ అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర ఛీఫ్ సూపరింటెండెంట్, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## రామయ్య కళ్యాణం టిక్కెట్ల విక్రయం షురూ ...!

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సన్నిధిలో ఏప్రిల్ 17న శ్రీసీతారాముల కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం జరగ నున్న విషయం విధితమే. కాగా ఈ వేడుకలకు దేశనలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఈ ఉత్సవాలను తిలకించే భక్తుల కోసం టిక్కెట్లను దేవస్థానం ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు పూనుకుంది. సోమ వారం ఆన్‌లైన్‌లో టిక్కెట్ల విక్రయం ప్రారంభం కాగా మంగళవారం నాటికి సెక్టార్ 1ఏ ఉభయ దాతలు టిక్కెట్లు 83, సెక్టార్ 1బీ 16, సెక్టార్ 1సీ 14, సెక్టార్ 1డీ 40, సెక్టార్ 1ఈ 20, సెక్టార్ 1ఎఫ్ 3, సెక్టార్ 2ఏ 122, సెక్టార్ 2సీ 2, సెక్టార్ 2ఈ 17, సెక్టార్ 3బీ 2, సెక్టార్ 4ఏ 19, సెక్టార్ 4బీ 2, సెక్టార్ 4జీ 09 మొత్తం 11,495 టిక్కె ట్లకు గాను 349 టిక్కెట్లు సోమ, మంగళ వారా లలో భక్తులు బుక్ చేసుకోవడం జరిగిందని దేవ స్థానం ఈవో రమాదేవి ప్రభాతవార్తకు తెలిపారు. కాగా పట్టాభిషేకానికి సంబంధించిన టిక్కెట్లు 44 మంది భక్తులు బుక్ చేసుకున్నట్లు దేవస్థానం అదికారులు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి పెంచాలి



- బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సీఎండీ సమీక్ష

కొత్తగూడెం, మార్చి 26 - ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి సీఎండీ బలరాం నాయక్, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావులు కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో యంత్రాల వినియోగం, ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తిలో అతి ముఖ్య భాగమైన యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకొని ఎప్పటికప్పుడు యంత్రాల పని తీరును తనిఖీ చేయడం ద్వారా నిర్వహణ ఖర్చులు తగ్గించుకొని ఉత్పత్తి వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. నూతన టెక్నాలజీని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తిని కూడా పెంచాలని, దీని కోసం చేపట్టాల్సిన చర్యలపై, అదే విధంగా పని ప్రదేశాల్లో రక్షణ సూత్రాలను పాటించేలా చూడాలని అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఎండీ, డైరెక్టర్‌తో పాటు అన్ని విభాగాల జీఎంలు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి : కమిషనర్ ఆదర్శసురభి

కార్పొరేషన్, మార్చి26, ప్రభాతవార్త:-




ఈ ఏడాది ఇంటిపన్ను వడ్డీపై రాయితీ చెల్లించేందుకు 5రోజులే గడువు ఉందని కమీషనర్ ఆదర్శసురభి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బిల్ కలెక్టర్, ప్రతి ఒక్క స్పెషల్ ఆఫీసర్ కలిసి సాధ్యమైనంత వరకు ఇంటి పన్నులు కట్టించాలని వారు తెలిపారు. టాప్ 20లో ఎవరైతే ఎక్కువగా కట్టవలసి ఉందో ఈ రాయితీ వల్ల కలిగే ఉపయోగాలను వివరించి వారితో కట్టించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి పన్ను కట్టడంపై అవగాహన కలిగించాలన్నారు. ఈ 5రోజుల్లో సాధ్యమైనంత వరకు ఎవరైతే ఎక్కువ కట్టకుండా ఉన్న వారితో కట్టించాలన్నారు. ప్రతి ఒక్క బిల్ కలెక్టర్ డివిజన్‌కు వెళ్లి పన్నులు వసూలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 30మంది బిల్ కలెక్టర్స్, 30మంది స్పెషల్ ఆఫీసర్స్ నియమించడం జరిగిందన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు

- ప్రణాళికా బద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 26 - ప్రభాతవార్త: ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడీవోసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందనలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ... యాసంగి వరిపంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరికోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజాప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతలను అనుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపొందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలతో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ... రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లాలో 1,11,369 మెట్రిక్ టనునల ధాన్యం వస్తుందని అంచనాలతో 127 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చరయలు తీసుకోవాలని అధికారులను, కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై చెక్‌లిస్టు జారీ చేసానతమని ఆ ప్రకారం ఏర్పాటు చేసి ధృవీకరణ పత్రం జారీ చేయాలని ఆదేశించారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టుల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ అధికారులు విధులు నిర్వహించే విధంగా నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో తాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో మంజూరైన పనుల పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, మిషన్ భగీరథ డీఈలు, పబ్లిక్ హెల్త్ ఈఈలు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తామని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివం, జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి రుక్మిణి, డీఎం సివిల్ సప్లై త్రినాథ్‌బాబు, జిల్లా సహకార శాఖాధికారి ఖుర్షీద్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.,